TV3 CHANNEL

WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఏప్రిల్ 5, 2025


సంపుటి - 21 సంచిక 198 వెల - 7 పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupati, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ


కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం

తరువాయి 2లో..



ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులో భాగంగా మరో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది.

ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో కూటమి నేతలకు ప్రాధాన్యం ఇస్తోంది.



### మరో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

# ఏపీలో నామినేటెడ్ పదవుల పండగ

అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీ-డీపీ కలిసి పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో సీట్ల సర్దుబాటులో భాగంగా పలువురు సీనియర్లు ఎన్నిక వేళ.. సీట్లు వదులు కోవాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం నామినేటెడ్ పోస్టులు కట్టబెడతామంటూ వారికి హామీ సైతం ఇచ్చారు. ఇక సదరు ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 175కి 164 స్థానాలకు గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పలువురు సీనియర్ నేతలకు ఇప్పటికే విడతల వారిగా కీలక పోస్టులు కేటాయించింది. ఈ కేటాయింపుల్లో సైతం మిత్ర ధర్మం పాటిస్తూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో ఏఎంసీ చైర్మన్ల పేర్లను ప్రకటించారు. మిగతా వారి పేర్లను సైతం మరికొద్ది రోజుల్లో ప్రకటించనున్నట్లు- ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.





## దేవుని భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

### వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవన్‌కళ్యాణ్

*తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.*

2

**అమరావతి (నినాదం):** వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లు లో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండిరచారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ‘‘బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరి పాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది’’ అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తు తం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం

## ఏపీలో కొత్త ఇండస్ట్రియల్ పాలసీ

- యువత మహిళలకు పెద్దపీట వేసేలా మార్గదర్శకాలు
- పాలసీలను ఆవిష్కరించిన మంత్రులు

**అమరావతి (నినాదం):** కొత్తగా మూడు ఇండస్ట్రియ్రల్ పాలసీలు తీసుకుని వచ్చేందుకు రంగం సిద్ధం చేశారు.. అలాగే వాటి ని ఆచరించే విధంగా గైడ్ లైన్స్ కూడా సిద్ధం చేశారు.. గత ప్రభుత్వం పాలసీలు చేసి గైడ్ లైన్స్ ఇవ్వకుండా వదిలేసిన వాటికి సైతం గైడ్ లైన్స్ ఇచ్చారు...పారిశ్రామికవేత్తలకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మూడు ప్రధాన పాలసీలను రూపొందించారు..

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన

వివరాలు 2లో..

## మోదీ ఏపీకి వస్తే కచ్చితంగా ప్రశ్నిస్తాం

- సొంత వివాదాలకంటే ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి
- ఆస్తుల విషయాలకు ఇచ్చిన కవరేజీ.. ప్రజా సమస్యలపై ఎందుకివ్వడం లేదు
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పవర్ షేర్ల విషయంలో జగన్, షర్మిల మధ్య వివాదంపై మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించారు. అయితే మీడియా ప్రతినిధుల తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే

వివరాలు 2లో..

## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం

- 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం ప్రారంభం అయింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం ఉదయం సచివాలయంలో ప్రారంభించారు. తొలి విడతలో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలిన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ చివరి లోగా దశలవారీగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిపాలనా విధి విధానాలు అందరికి అందుబాటు-లో ఉండాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారు. పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. వ్యాపారులు,

వివరాలు 2లో..



## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

### చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ

**న్యూఢిల్లీ, (నినాదం):** వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ



వివరాలు 2లో..



## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

### కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి

**న్యూఢిల్లీ, (నినాదం):** కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్

## ఏపి సచివాలయం రెండో బ్లాక్‌లో అగ్నిప్రమాదం

వెంటనే మంటలను ఆర్పిన సిబ్బంది



2

అమరావతి (నినాదం): ఏపీ సచివాలయం రెండవ బ్లాక్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. విషయం తెలిసిన వెంటనే ఫైర్ సేఫ్టీ సిబ్బందికి ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇచ్చింది.



2

## నా పోటీ సీఎం చంద్రబాబుతోనే

### ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన లోకేశ్

రెండోరోజూ కొనసాగిన మనిల్లు కార్యక్రమం

పలువురు లబిదారులకు పట్టాలు పంపిణీ

# వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్

### లోక్‌సభలో వ్యతిరేకత...రాజ్యసభలో ఓటు

వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత - మండిపడ్డ డటిడిపి నేతలు

**అమరావతి (నినాదం):** వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్ బయటపడిరదని, లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు దేనికి సంకేతమో చెప్పాలని టిడిపి డిమాండ్ చేసింది. వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత జగన్ అని దుయ్యబట్టింది. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దోకా ఇచ్చారని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మాటలు ఒకలా ఉంటే చేతలు మరోలా ఉంటాయన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ

వివరాలు 2లో..



## ఉమ్మడి ఎపిలో ఉన్న దుర్భిక్షం

- కెసిఆర్ పాలనలో సాగునీటికి ఢోకా లేదు
- ధాన్యం కొనుగోళ్లు లేక రైతుల అవస్థలు
- మీడియా సమావేశంలో జగదీశ్ రెడ్డి విమర్శలు



**నల్లగొండ, (నినాదం):** రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొన్నదని, కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణ యుగంలా ఉండేదన్నారు. జిల్లాలో ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. బోనస్ అంశం బోగస్ అయిందన్నారు. బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండి చేయి చూపిందని

▸▸తరువాయి 2లో

## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది.

## ఎపి సచివాలయం రెండో బ్లాక్‌లో అగ్నిప్రమాదం

ఫైర్ సేఫ్టీ సిబ్బంది వెంటనే సచివాలయంలోని రెండో బ్లాక్ వద్దకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చింది. ప్రమాదవశాత్తు ఈ సంఘటన జరిగిందా? కుట్ర కోణం ఏమైనా ఉందా? అనే కోణంలో విచారణ జరుగుతోంది. సచివాలయంలోని రెండో బ్లాక్ లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రామ నారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనితల పేషీలు ఉన్నాయి. తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో సిబ్బంది ఎవరు లోపల లేరని సమాచారం.

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

**బ్యాంకాక్:**
బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు-లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ-ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు- మిస్రీ వెల్లడిరచారు.

## దేవుని భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లిం లకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడిరచారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.

## మోదీ ఏపీకి వస్తే కచ్చితంగా ప్రశ్నిస్తాం

దాన్ని హైలెట్ చేయడం లేదని, ఇతర అంశాల గురించి మాట్లాడినప్పుడు మాత్రం కవరేజీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌తో తనకున్న విబేధాల గురించి మాట్లాడతానని, అంతకంటే ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లు అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి ఖండిస్తున్నాని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును నిన్నటి వరకూ వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ కబుర్లు చెప్పిందని.. ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి.. కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతోనే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీతో వైసీపీ డ్రామా ఆడిరదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ మళ్లీ వచ్చి మట్టి, నీరు ఇచ్చి వెళ్లిపోతారా?. ప్రధాని మోదీ మమ్మల్ని కలిసే అవకాశం ఇస్తే కచ్చితంగా మేం ప్రశ్నిస్తామన్నారు. కానీ, మోదీ వచ్చినప్పుడు మా పార్టీ వాళ్లను హౌస్ అరెస్టులు చేస్తారు కదా?. నేను మాట్లాడే ప్రజా సమస్యల కన్నా.. నేను మాట్లాడే ఇతర అంశాలనే మీడియా హైలెట్ చేస్తోందన్నారు. నిన్న కూడా వక్ఫ్ యాక్ట్ అంశం వదిలిపెట్టి వివేకా హత్య అంశాన్నే మీడియా హైలెట్ చేసిందని తెలిపారు. జగన్ వాదనలపై మాట్లాడితే పోలవరం అంశం పక్కకు వెళ్లి మిగిలిన అంశాలు హైలెట్ అవుతున్నాయి. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడు నాకు కవరేజి ఇవ్వాలని కోరారు. జగన్ రెడ్డి స్వయంగా ఏంఓయూపై సంతకం పెట్టారు. నా పిల్లలకు ఆస్తి ఇస్తున్నట్లు ఆయనే ప్రకటించారు. గిఫ్ట్ డీడ్‌ను మా అమ్మ విజయలక్ష్మి కి జగన్



చేశారు. గిఫ్ట్ ఇచ్చి మళ్లీ ఇచ్చిన షేర్లు వెనక్కి ఇవ్వాలని ఆమెపై కేసు వేశారు. తల్లిపై కేసులు వేసిన కొడుకుగా జగన్ రెడ్డి మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్

డబుల్ స్టాండ్ ప్రదర్శించిందని.. ముస్లిం సమాజంపై వైసీపీ మోసపూరిత విధానం బయటపడిరదని విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నిన్నటి వరకు కబుర్లు చెప్పి నేడు మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గా వాడుకునే జగన్ రెడ్డి కనీసం వారి సంక్షేమం కోసం ఈ సవరణ చేయాలని చెప్పే గొంతు రాలేదని ప్రశ్నించారు. 'దేనికి నీకు అంత భయం... ఇంత పిరికివాడివా జగన్ రెడ్డి' అని నిలదీశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటనేది స్పష్టంగా చెప్పే ధైర్యం కూడా లేదా అంటూ మండిపడ్డారు. లోక్‌సభలో విప్ జారీ చేసి... రాజ్యసభలో ఎందుకు వదిలేశారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలపై వైసీపీ చిత్తశుద్ధి ఏంటో ఇప్పుడు చూపించారన్నారు. వైసీపీ ముస్లిం నాయకులంతా ఆ పార్టీని వీడాలన్నారు. 'వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పే ధైర్యం లేని వాడు మీకు నాయకుడా... సిగ్గులేదా' అంటూ నాగుల్ మీరా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై జగన్ ముస్లింలను మోసం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. వైసీపీకి స్టాండ్ అనేది లేదన్నారు. టీడీపీ ఎప్పుడు ఒకే స్టాండ్ పై ఉందని వెల్లడిరచారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలకు నష్టం జరగకూడదని టీడీపీ సవరణల సమయంలో చెప్పిందన్నారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు వైసీపీ అనుకూలంగా ఓటు- వేసిందన్నారు. లోక్‌సభలో బిల్లుకు వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ చేతగాని నాయకుడని విమర్శించారు. జగన్ తల్లిని చెల్లిని కాదు... ముస్లింలను మోసం చేశారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాగా.. జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయం మరోసారి బయటపడిరది. వక్ఫ్ బిల్లుకు రాజ్యసభలో మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటేశారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు- నిన్నటి వరకు కబుర్లు చెప్పారు. అయితే ఎన్డీఏకు



బలమున్న లోక్‌సభలో వ్యతిరేకించిన వైసీపీ... కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో అనుకూలంగా ఓటేసింది. జగన్ సూచనలతో రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎంపీలు ఓటు- వేసినట్లు తెలుస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తరువాత విప్ జారీతో వైసీపీ డ్రామా చేసింది. దీంతో ఓటింగ్ తరువాత విప్.. లోక్‌సభ చరిత్రలోనే లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ తీరును జాతీయ మీడియా, బిల్లును వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలు ఎండగడుతున్న పరిస్థితి. రాజ్యసభలో మద్దతుపై మైనారిటీ- వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జగన్ మోసం చేశాడనే భావనలో ముస్లింలు ఉన్నట్లు సమాచారం. వక్ఫ్ బిల్లు మైనారిటీ-లకు వ్యతిరేకం అంటూ నిన్నటి వరకు వైసీపీ వ్యాఖ్యలు చేసి.. నేడు రాజ్యసభలో సైలెంట్‌గా మద్దతు ఇచ్చేసింది. జగన్ తీరుతో ముస్లిం వర్గాలు షాక్ తిన్న పరిస్థితి. వైసీపీ వెన్నుపోటు- రాజకీయాలపై ముస్లింలు మండిపడుతున్నారు. వ్యతిరేకిస్తున్నట్లు- స్టేట్‌మెంట్‌లు ఇచ్చి వైసీపీ మోసం చేసిందంటూ ముస్లీం వర్గాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి.

## ఎపిలో మూడు కొత్త ఇండస్ట్రియల్ పాలసీలు

20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే ప్రధాన టార్గెట్‌గా పని చేయాలని సీఎం చంద్రబాబు ఇటీవల మంత్రులకు దిశానిర్దేశం చేసిన విషయం విదితమే కాగా.. దీనిలో భాగంగా ఇండస్ట్రియల్ పాలసీలను తయారు చేసారు... వాటిలో మూడు పాలసీలను మంత్రులు ఆవిష్కరించారు.. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసి, పారిశ్రామికవేత్తల అభివృద్ధి పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ... మంత్రులు టి.జి.భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు ఆవిష్కరించారు.. ఫుడ్ ప్రాసెసింగ్, పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలు ఆవిష్కరించారు.. వాటికి గైడ్ లైన్స్ సైతం ఆవిష్కరించారు. గత ప్రభుత్వం లో ఏపీకి రాకుండా పోయిన పరిశ్రమలని తీసుకొచ్చేలా పాలసీలు చేస్తున్నారు. ప్రతీ జిల్లాకి ఒక ఇండస్ట్రియల్ పార్క్ తీసుకురావడం, అలాగే మండలానికి ఒక చిన్న ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేయడం లక్ష్యాలుగా నిర్ణయించారు.. పరిశ్రమలలో పెట్టు-బడి పెట్టడమే కాకుండా ఇచ్చే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా ఇన్సెంటివ్ లు ఇవ్వాలని నిర్ణయించారు.. అలాగే గత ప్రభుత్వంలో ఇన్సెంటివ్ లు పొందని వారి వినతులు కూడా పరిశీలించిన మంత్రివర్గ ఉపసంఘం, అవి కూడా పరిష్కరించాలని నిర్ణయించారు... 3, 4 మోడళ్లలో పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు చేసారు.. ఎస్సీ, ఎస్టీలకు 3 మోడల్ లో అవకాశాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు.. టెక్నికల్ డెవలప్మెంట్ లో భాగంగా ఆఒ వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు... ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉన్న అన్ని డిపార్ట్మెంట్ ల వారీగా పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నారు.. భూముల కేటాయింపుకు కూడా తగిన పాలసీ, లాజిస్టిక్స్ పాలసీ సైతం రూపొందిస్తున్నారు.. ఏదేమైనా.. ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకురావడం, గైడ్ లైన్స్ కూడా ఇవ్వడం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం తథ్యం అని ప్రభుత్వం చెపుతోంది. తాజా గైడ్‌లైన్స్ ద్వారా స్టార్టప్ లకు, యువ పారిశ్రామికవేత్తలకు, మహిళలకు అవకాశాలు ఇచ్చేలా పాలసి రూపొందించారు.. అలాగే లాజిస్టిక్స్ కు సంబంధించిన కొత్త పాలసీ సైతం సిద్ధం చేస్తున్నారు.. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పాలసీలు ఇచ్చింది.. కానీ గైడ్ లైన్స్ ఇవ్వలేదు... అవి కూడా మేమే ఇస్తున్నాం.. పాలసీలు ఎలా వినియోగించుకోవాలో అనేది గైడ్ లైన్స్ ద్వారానే తెలుస్తుంది.. ఉద్యోగాలు ఎన్ని ఇస్తారో అనే దానిపైన ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్ ఉంటుంది.. ఏపీ పారిశ్రామిక అభివృద్ధికి ఈ పాలసీలు, గైడ్ లైన్స్ ఉపయోగపడతాయి అన్నారు.. ఈ పాలసీలు, గైడ్ లైన్స్ ద్వారానే పరిశ్రమలు ఏర్పడతాయి.. మే 15 నుంచీ ఎస్కో అకౌంట్ విధానం ఆవిష్కరిస్తున్నాం.. విధాన పరమైన అంశాలు పూర్తి చేస్తే ఇన్సెంటివ్ లు డైరెక్టుగా వచ్చేస్తాయి.. వచ్చే నెల నుంచి 3 వేల నుంచి 5 వేల కోట్ల వరకూ ఇన్సెంటివ్స్ ఇస్తాం.. □ాఒఈ, □ాఒఇ, కేబినెట్ లో క్లియర్ అయిన దాని ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని చెపుతున్నాం.. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సిందే అని మంత్రుల సమావేశంలో చెప్పారని టీజీ భరత్ తెలిపారు.. ఇక, పార్క్ పాలసీ, ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ పాలసీ, కొన్ని ప్రధాన పోర్టళ్ళు ఇవాళ ఆవిష్కరించాం అని




వెల్లడిరచారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. రాష్ట్ర అభివృద్ధి ఎలా చేయాలి అనే దానిపై సీఎం ఎన్నో నిర్దేశాలు చేసారు.. ఇండస్ట్రియల్ పార్టనర్ లు అందరితో చర్చించిన తరువాత పాలసీలు చేసాం.. 4 మోడల్ అనేది దేశంలో ఎక్కడా లేదు... ఇండస్ట్రియల్ పార్క్ లు 4 విధానంలో అభివృద్ధి చేస్తాం.. ఇండస్ట్రియలిస్టులు, అన్ని అసోసియేషన్ ల ముందు పాలసీలు, గైడ్ లైన్స్ ఆవిష్కరించాం.. సీఎం మాకు చాలా సమయం ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో పరిపాలన అంశాలలో చాలా లోపాలు జరిగాయి.. ఇప్పుడు యువ వ్యాపారవేత్తలను తీసుకురావడానికి ప్రధాన దృష్టి పెట్టాం.. ఒకొక్క జిల్లాలో ఒక ఇండస్ట్రియల్ పార్క్, మండలానికి ఒక చిన్న ఇండస్ట్రియల్ పార్క్ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.. ఇప్పటికే ఉన్న పరిశ్రమలలో ఉన్న ఇబ్బందులు కూడా సరిచేసేలా పాలసీ చేశామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

### వికసిత్ భారత్‌యూత్‌లో
## తెలుగు అమ్మాయి ప్రతిభ

**అమరావతి (నినాదం):** వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు.''వన్ నేషన్-వన్ ఎలక్షన్''అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్) ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స్న అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది. కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవియా, రక్షా ఖడ్సే చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.

## ఉమ్మడి ఎపిలో ఉన్న దుర్భిక్షం

విమర్శించారు.నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2017 నాటికి నల్లగొండ జిల్లా 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు చెప్పారు. వ్యవసాయం పండుగలా మార్చినట్లు-, అప్పుడు నిత్యం సమీక్షలు పెడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండి అన్నదాతలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సమకూర్చినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సమీక్షలు లేవు, ఒరిగింది శూన్యం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలకులు అన్ని రంగాల్లో విఫలమైనట్లు తెలిపారు. రైతులు అన్ని విషయాల్లో మోసపోయినట్లు- చెప్పారు. ఇప్పటివరకు 30 శాతం కూడా రుణమాఫీ జరుగలేదు. రైతు భరోసా లేదు. ధాన్యం కొనుగోళ్లు లేవు. బోనస్ లేదు. మొత్తంమీద రైతులు అప్పుల పాలైనట్లు చెప్పారు. మంత్రులు కమిషన్లు తింటూ దళారులకు అమ్ముడు పోయినట్లు- దుయ్యబట్టారు. జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడం లేదని, తమ పాలనలో మిల్లర్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ మద్దతు ధర అందించినట్లు- వెల్లడిరచారు. ఇప్పుడు మిల్లర్లు, దళారుల వద్ద కమిషన్లు తింటూ మంత్రులు రైతులను నట్టేట ముంచుతున్నట్లు తెలిపారు. నల్లగొండలో ఓ మంత్రికి సోయి లేదని, ఎప్పుడు మైకంలో ఉంటాడని, రైతులంటే లెక్కేలేదని, కమిషన్ల దందాలో నిమగ్నమైనట్లు- తెలిపారు.

### రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
## స్లాట్ బుకింగ్ విధానం

ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యాపారస్థులు, బిల్డర్లు అందరూ స్టేక్ హోల్డర్లుగా ఉండే రెవెన్యూ శాఖలో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు- జరిగింది. ఇక నుంచి రోజుల తరబడి వేచి చూసే అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేస్కోవచ్చు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా అందరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటు-లో ఉంటు-ంది. మంచి ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 26 జిల్లా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉంటుంది. 290 కి పైగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటు-లో ఉంటుంది. రెవెన్యూ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. భూ వివాదాలు లేకుండా సంస్కరణలు తీసుకువస్తున్నాం. పారదర్శకంగా ఉండడం కోసమే మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. అభివృద్ధి కోసం నాలా చట్టాన్ని కూడా తీసేసి కొత్త విధానం తెస్తున్నాం. భూ పరిపాలన, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్లో మంచి సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 'రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నాము. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి తగ్గేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా స్లాట్ విధానం అమలులోకి తేస్తున్నాము' అని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు.

## నా పోటీ సిఎం చంద్రబాబుతోనే

**అమరావతి (నినాదం):** నా పోటీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే' అంటూ విద్య, ఐటీ-, ఎలక్ట్రానిక్స్ శాఖల నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నీరుకొండ గ్రామానికి చెందిన 99 మందికి, రత్నాల చెరువుకు చెందిన 199 మందికి శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ పంపిణీ చేవారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ అందజేశారు. యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మందికి శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అలాగే మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99మందికి, రత్నాల చెరువు కు చెందిన - 199 మందికి శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈరోజు మొత్తం 546 మంది లబ్దిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను ఉచితంగా అందజేశారు. సొంత ఖర్చులతో బట్టలు పెట్టి మరీ లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతీ విషయంలో చంద్రబాబుతో పోటీపడేందుకు ప్రయత్నిస్తానన్నారు. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానన్నారు. మంగళగిరిలో రానున్న రోజుల్లో కరెంట్ తీగలు కనిపంచవని చెప్పుకొచ్చారు. భూగర్భ విద్యుత్‌తో పాటు-, భూగర్భ డ్రైనేజ్, భూగర్భ గ్యాస్ వ్యవస్థను తీసుకొస్తామన్నారు. స్వచ్ఛ భారత్‌లో మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రజలందరి సహకారం అవసరమన్నారు. ఎవరూ ఇళ్ల ముందు చెత్త వేయొద్దన్నారు. ఎవరైనా ఇంటి ముందు చెత్త వేస్తే వారితో కలిసి తానూ ఆ చెత్త ఎత్తుతానని చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు మంగళగిరి ప్రజలకు కల్పిస్తున్నామన్నారు. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పానని.. తాను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి తన గుండెల్లో ఉంటు-ందని వెల్లడిరచారు. సూపర్ 6 హామీలు ఓ పద్ధతి ప్రకారం అమలు చేస్తూనే... మంగళగిరిలో ఏ సమస్యా లేకుండా చూసుకుంటామన్నారు. కుప్పంతో పాటు- మంగళగిరిని కూడా తెలుగుదేశం కంచుకోటగా మారుస్తా అని చంద్రబాబుకు ఇచ్చిన హామీ నిలబెట్టు-కున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి పేదలకు ఇంటి పట్టాల పంపిణీ రెండున్నర దశాబ్దాల కల అని చెప్పుకొచ్చారు. ఓడిన చోటే గెలిచి చూపాలని మంగళగిరిపై ప్రత్యేక దృష్టి సారించి 26 సంక్షేమ కార్యక్రమాలు ప్రతిపక్షంలో ఉండగా అమలు చేశానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD**

O.S.No. 342 OF 2017

Between:
1. K.Krishna s/o Late Sri K.Narsaiah, aged 50 years Occupation:Business, Resident of Plot No.78,1"Floor, Paigah Colony, S.P. Road, Secunderabad.
2. Smt K.Rajamani w/o Late Sri Bangaraiah, aged 63 Years, Occupation: Household.
3. K.Anand s/o Late Sri Bangaraiah, aged 43 Years, Occupation: Business.
4.K.Anil s/o Late Sri Bangaraiah, aged 40 Years, Occupation: Business. 2 to 4 are residents of Plot No. 8, SCHB Colony, Sikh Village, Secunderabad
5. Smt K.Sujatha w/o Late Sri K.Srinivas, aged 51 years,

Occupation: Household, resident of Plot No. 75 & 76, Vahininagar, Sikh Village, Secunderabad ...Plaintiffs

AND

1. Smt K.Prameela Reddy D/o Venkat Reddy w/o Dushyanth Reddy Aged 59 years Oce: Housewife R/o 1-3-1/C/2, Kavadiguda, Secunderabad.
2. K.Dubbarajam s/o Late Sri K.Narasaiah aged 58 years, Occ: Business, R/o Plot No. 32, Trimoorthy Colony, Mahindra Hills, Secunderabad.

Defendants

To,
Defendant No. 2
K.Dubbarajam s/o Late Sri K.Narasaiah aged 58 years, Occ: Business, R/o Plot No. 32, Trimoorthy Colony, Mahindra Hills, Secunderabad.

Please take notice that Plaintiffs filed the above suit against you for cancellation of Decree dated 21.07.1997 in O.S 363 of 1996 on the file of Hon'ble III Senior Civil Judge CCC at Secunderabad and the same stands posted for your appearance on 10.04.2025. Make it convenient to appear before the above said Hon'ble Court at 10.30 A.M either in person or through an Advocate on the said date. If you fail to appear in person or through Advocate, the same will be decided exparte.

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**

SRINIVAS BAZAR
B.Sc., LLB.
Advocate
R.No 225, 2nd Floor
61, Kabra Complex, M.G.Road,
Secunderabad-03
9848280996 (cell)


# ఏసిబి వలలో అవి నీటి అనకొండ

- ఎన్‌ఓసి కొరకు రూ.లక్ష తీసుకున్న అధికారి
- ఏఈ రవి కిషోర్‌ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు
- వివరాలు తెలిపిన సిటీ రేంజ్ 2 ఏసీబీ డీఎస్పీ శ్రీధర్

**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** లంచానికి అలవాటు పడిన ఇరిగేషన్ ఏఈని ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎన్ఓసీకి లక్షల్లో డిమాండ్ చేయడంతో చేసేదేమి లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఏఈని పట్టించాడు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో గుమ్మడిదల ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న రవి కిషోర్ ఇటీవల గుమ్మడిదల గ్రామానికి చెందిన ఓ ల్యాండ్ కు ఎన్ఓసీ కోసం లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఈ సందర్భంగా సిటీ రేంజ్ 2 ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ.. గుమ్మడిదలకు చెందిన వ్యక్తి స్థలంలో ప్రహరీ గోడ నిర్మించగా నీటిపారుదల శాఖ ఏఈ రవి కిషోర్ అక్కడకు వెళ్లి నాలా ఉందని, నాలాకు సంబంధించి ఇరిగేషన్ నుంచి ఎన్ఓసీ తీసుకోవాలని, లేదంటే కూల్చివేతలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్ఓసీ మంజూరు కోసం పది లక్షలు డిమాండ్ చేయగా 7 లక్షలకు సెటిల్ అయింది. ఆ డబ్బుల కోసం ఏఈ తీవ్ర ఇబ్బందులు పెట్టడంతో బాధితుడు గత నెల 28న ఏసీబీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశాడన్నారు. శుక్రవారం ఏఈ రవి కిషోర్ కు లక్ష రూపాయల డబ్బులిచ్చేలా ప్లాన్ చేయగా ఏఈ కారు డ్యాష్ బోర్డులో పెట్టమని చెప్పి వస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. పటాన్ చెరు నీటిపారుదల



శాఖ డీఈ రామస్వామి అప్పుడే వెళ్లిపోవడంతో తిరిగి రప్పించామన్నారు. ఎవరెవరి ప్రమేయం ఉందని, తదితర అంశాలపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామన్నారు. ఏఈ రవి కిషోర్ ను పూర్తిస్థాయిలో విచారించిన తర్వాత ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలిస్తామని పేర్కొన్నారు.

# స్నేహితుడి కూతురుపై లైంగిక దాడి

## పహడిషరీఫ్ స్టేషన్ పరిధికి చెందిన నిందితుడికి పోక్సో చట్టం ప్రకారం పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపు

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్04,(నినాదం న్యూస్):** పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి తన అనారోగ్య కారణాల వల్ల తాత్కాలికంగా తన కూతురి సంరక్షణను కొన్ని రోజులు అతని స్నేహితుడికి అప్పగించగా, సదరు స్నేహితుడు ద్రోహ బుద్ధితో ఆ బాలికకు మాయ మాటలు చెప్పి, ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగిక దాడికి పాల్పడ్డాడు సీఆర్ నెంబర్ 476/2021 కేసులో నిందితుడు సయ్యద్ హాజీ అలీ తండ్రి దివంగత సయ్యద్ మహేద్ అలీ, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి ఆటో డ్రైవర్, షహీన్ నగర్, బాలాపూర్, రంగారెడ్డి జిల్లా వాసిని దోషిగా నిర్ధారించడం జరిగింది. పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో యు/ఎస్ 420,363,376 ఐపీసీ Iసెక్షన్ 3, 4 ఆఫ్ పోక్సో చట్టం పహడిషరీఫ్ స్టేషన్ ఎస్ సీ నెంబర్ 614/2022, అత్యాచారం పోక్సో చట్టం ప్రకారం ఎల్ బి నగర్‌లోని



రంగారెడ్డి జిల్లా గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి శుక్ర వారం నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ.15,000 జరిమానా విధించబడింది బాధితురాలికి రూ.5,00,000/- పరిహారం అందించబడింది.ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సునీత, డి.రఘు వాదనలు వినిపించారు.

# కొనుగోలు కేంద్రాలు ఏవి...?

## కొనుగోలు కేంద్రాల కోసం రైతన్న ఎదురుచూపులు

### వరి కోతలు ప్రారంభమైన, కనిపించని కొనుగోలు కేంద్రాల జాడ

### అనంతగిరి మండల వ్యాప్తంగా రబి సీజన్‌లో 20126 ఎకరాలలో వరి సాగు

**కోదాడ,ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** రైతుకు ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఒక ఎత్తయితే, పండించిన పంటను అమ్మడం మరొక ఎత్తు... అన్ని కలిసొచ్చే పంట అనుకున్న దిగుబడి సాధించిన విక్రయించే సమయంలో దళారుల చేతుల్లో రైతు అనేక సార్లు మోసపోతు ఉంటారు. అటువంటి ఇబ్బందులు కలగకుండా రైతు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ రైతుకు బాసటగా నిలుస్తుంది. ప్రతి ఏటా ప్రభుత్వమే రబీ ,ఖరీఫ్ సీజన్ లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, ధాన్యం విక్రయించడం జరుగుతూ వస్తుంది. ప్రస్తుతం రబి సీజన్ ప్రారంభం కావడంతో వరి కోతలు ముమ్మరంగా అనంతగిరి మండలంలో కొనసాగుతున్నాయి.. ప్రస్తుతం మండలంలో రబి సీజన్లో 20216 ఎకరాలలో వరి సాగు చేశారు. ఇప్పటికే 50 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. వరి కోతలు ప్రారంభమయ్యే నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసి, సగం మంది రైతులు పంట విక్రయించాక ఏర్పాటు చేయడం రివాజుగా మారింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వరి కోసిన రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యా పారులకు విక్రయించి నష్టపోతున్నారు. రైతులు ధాన్యాన్ని రహదారిపై ఆరబోస్తూ కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇంకా ఏటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రైతులు ఏం చేయాలో అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు. అసలే వాతావరణం మార్పులు చేస్తున్న క్రమంలో ఎప్పుడు వర్షాలు వస్తాయో తెలియదు పరిస్థితి. దీంతో ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు.. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులలో ఏమైనా మార్పులు జరిగితే కల్లాల వద్ద ఉన్న పంట నీట మునిగే అవకాశాలు లేకపోలేదని ప్రభుత్వం అధికారులు స్పందించి త్వరితగతిన మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు..

**అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించిన అధికారులు**

జిల్లాలో యాసంగి 2024-25 ధాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. సాగు విస్తీర్ణం ధాన్యం రాకను అంచనా వేసి సన్నరకం 74, దొడ్డు రకం 212 వెరసి జిల్లాలో 286 కొనుగోలు కేంద్రాలను అధికా రులు గుర్తించి ఖరారు చేశారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం బోనస్ రూ.500 అంది స్తున్న నేపథ్యంలో సన్న, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మిల్లుల్లో దిగుమతి చేసే సమయంలోనూ వేర్వేరుగానే చేపట్టనున్నారు. మిల్లర్లు సులువుగా గుర్తించుకునేలా సన్నరకం ధాన్యానికి సంబంధించిన గోనె సంచులకు ఎరుపు రంగు దారంతో కుట్టడం, 'ఎస్' అనే ముద్ర వేయనున్నారు. దొడ్డు రకానికి ఆకుపచ్చ దారంతో కుట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గన్నీ సంచిపై కొను గోలు కేంద్రానికి సంబంధించి



విరాలు ఉండేలా, ఏ సంచి ఎక్కడి నుంచి వస్తుందో తెలియ జేసేలా ఉండేలా ఏర్పాట్లు చేపడుతున్నారు.

### త్వరితగతిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**చింతకుంట్ల సతీష్, అనంతగిరి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు**



ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి. గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు పంట కల్లాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా పంటపొలాలు కోతలు ప్రారంభమయ్యాయి. కోసిన వరి ధాన్యము విక్రయించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే మధ్య దళారీలు చేతిలో రైతు ఆగమయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం హుటాహుటిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా కేటాయించిన మిల్లులపై కూడా పూర్తిస్థాయిలో అధికారులు నిఘా ఉంచాలి. రైతులను ఇబ్బందులు గురు చేస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలి.

### ఆదేశాలు రాగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

**- ఏపిఎం లక్ష్మి ,అనంతగిరి మండలం**



ఇప్పటికే జిల్లా అధికారులకు నివేదిక సమర్పించాము. ప్రభుత్వ ఆదేశాల కోసం వేచి చూస్తున్నా ఆదేశాలు వచ్చిన వెంటనే కొనుగోడు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి నష్టపోవద్దు.

# మందరగిరి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు

మహాదేవపూర్ ఏప్రిల్ 4, ( నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి నుండి శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం కానున్నట్లు ఆలయ పూజారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత పవిత్రమైన శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వేడుకలు ప్రారంభమై ఆదివారం సాయంత్రం 4 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని భక్తులు స్వామివారి కళ్యాణం లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.


**కెనరా బ్యాంక్** – భారత ప్రభుత్వ రంగ సంస్థ – Syndicate
ఎస్ఎంఇ కూకట్‌పల్లి బ్రాంచ్, రికవరీ సెక్షన్, రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ సౌత్, ఫోన్: 040-23208655/ 8332940061
Ref: HYD/SMEKP/2427/LI/MAR-2025 — Date: 29-03-2025
**విమోచన ప్రకటన**
రుణగ్రహీత(లు): మెస్సర్స్ సాకేత ప్యాకేజింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 8 3 191/48/68/301, సౌభాగ్య రెసిడెన్సీ, వెంగళ్‌రావు నగర్, హైదరాబాద్-500038. శ్రీ గుడపాటి నారాయణ రావు, ఎఫ్.నెం. 301, పద్మజ మ్యాన్షన్ 2 శ్రీనగర్ ... శ్రీమతి గుడపాటి లక్ష్మీ శారద, ఎఫ్.నెం. 301, పద్మజ మ్యాన్షన్ 2 శ్రీనగర్ కాలనీ, ...
[illegible]
తేది: 29.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**Canara Bank** – Syndicate
జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ దక్షిణం, ఫోన్ నెం. 040-23208655, 8332940061
Ref: 01/HYD/JSN/13045/SNT/JAN-25 — తేది: 29-03-2025
**విమోచన ప్రకటన**
[illegible]
తేది : 29.03.2025, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్** – Syndicate
ఎస్ఎంఇ కూకట్‌పల్లి బ్రాంచ్, రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సౌత్, ఫోన్: 040-23208655 / 8332940061
Ref: HYD/SMEKP/2427/LI/MAR-2025 — తేది: 29-03-2025
**విమోచన ప్రకటన**
[illegible]
తేది : 29.03.2025, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**SMFG Grihashakti — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**
[illegible]

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వ్ ధర : ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేదీ & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.605607510419892 ... | [illegible] | రూ. 37,90,000/- ; రూ. 3,79,000/- | 21.04.2025 ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 19.04.2025 |
| 2. | రుణ ఖాతా నెం.605607510595849 ... | [illegible] | రూ. 10,60,000/- ; రూ. 1,06,000/- | 21.04.2025 ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 19.04.2025 |

ప్రదేశం: వరంగల్, తెలంగాణ — తేది: 03.04.2025 — అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**UNITY Small Finance Bank Limited**
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**
[illegible]
తేది: 05.04.2025, ప్రదేశం: తెలంగాణ — అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్** – Syndicate
రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సౌత్, ఎస్ఎంఇ కూకట్‌పల్లి బ్రాంచ్, ఫోన్: 040-23208655/8332940061
Ref: HYD/SMEKP/2427/SCS/MAR-2025 — Date: 28.03.2025
**విమోచన ప్రకటన**
[illegible]
తేది: 28-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**కెనరా బ్యాంక్** – Syndicate
ఉప్పల్ బ్రాంచ్, రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ సౌత్, ఫోన్: 040-23208655/8332940061
Ref: HYD/UPPAL/0670/HL/MAR-2025 — Date: 28-03-2025
**విమోచన ప్రకటన**
[illegible]
SARFAESI యాక్ట్‌లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
ఆస్తి వివరాలు: : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామం & మున్సిపాలిటీ, దారావారి రైస్ మిల్ వీధి వద్ద ఉన్న 300 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 340లోని ఇంటి నెం. 17-13-424 (పాత డోర్ నెం. 19-01-71) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కత్తుల్ల విజయ్ లక్ష్మి, దక్షిణం: 60 అడుగుల పంచాయతీ రోడ్డు, తూర్పు: 45 అడుగుల పంచాయతీ రోడ్డు, పశ్చిమం: 45 కొంకల దుర్గరావు మరియు ఇతరులు.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 28-03-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సంపాదకీయం

## ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !

జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలు గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్స్, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణం నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియోలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యథేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యథేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి జీవితం ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది.ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రిటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరు బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్లిప్తంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాథలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రుల బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం... ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలు, యూట్యూబర్లు తక్షణం స్పందించాలి. సమాజానికి చెడు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలను కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయిన ఘటనలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.

ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు– కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

### జాతీయ సముద్రతీర దినోత్సవం

భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వంసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ – రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద



ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం.భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి.1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది.1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టార్పీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఎస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి – ఐ ఎన్ ఎస్ కల్వరి.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పట్టుబడిన మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారు

**మావోయిస్ట్ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్**

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** దంతెవాడ–బీజాపూర్ సరిహద్దులో గత నెల 31న ఎన్‌కౌంటర్ జరిగినట్లు చెబుతున్నది బూటకమని, అరెస్టు చేసిన తర్వాత కామ్రేడ్ రేణుక అలియాస్ చైతే హత్య చేశారని మావోయిస్ట్ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధివికల్ప్ పేరిట విలేఖరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేట్ దోపిడిని సులభతరం చేయడానికే ఈ మారణ కాండ కొనసాగిస్తు న్నారని పేర్కొన్నారు. ఆదివాసీలు, విప్లవకారుల ఊచకోతలను ఆపాలని,దంతెవాడ–బీజాపూర్ జిల్లా సరిహద్దు ఇంద్రావతి నది ఒడ్డున మార్చి 31న జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రేణుక అలియాస్ భాను అలియాస్ చైతే చనిపోయారనిపోలీసులు, పరిపాలనా అధికారులు విడుదల చేసిన ప్రకటన అవాస్తవం అని, వాస్తవానికి, కామ్రేడ్ చైతే అనారోగ్యం కారణంగా బీజాపూర్ జిల్లా భైరామ్ ఘర్ బ్లాక్‌లోని బెల్నార్ గ్రామంలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడని ధృవీకరించబడిన వార్తలను అందుకున్న తరువాత, పోలీసులు మార్చి 31 తెల్లవారుజామున 4 గంటలకు పేర్కొన్న ఇంటిని చుట్టు ముట్టి కామ్రేడ్ రేణుక అలియాస్ చైతేను అరెస్టు చేసిన ప్రదేశంలోనే ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు రెండు మూడు గంటల పాటు వారిని నిరంతరం విచారించి ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య ఇంద్రావతి నది ఒడ్డుకు తీసుకెళ్లి దారుణంగా హత్య చేశారని ఆరోపించారు.

అక్కడ సాయుధ మావోయిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్, ఆ ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ చైత్ వీరమరణం పొందగా, అక్కడ ఇన్సాస్ రైఫిల్ దొరికినట్లు అన్నీ చెప్పి కామ్రేడ్ రేణుక ఎన్‌కౌంటర్‌లో చనిపోయిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన కామ్రేడ్ గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతే (55) తిరుపతి నుంచి ఎల్ఎల్‌బి మొదటి విభాగంలో ఉత్తీర్ణత సాధించింది. దాదాపు 35 ఏళ్ల పాటు విప్లవోద్యమంలో తన సేవలను అందించిన ఆమె ప్రతిమలుపులోనూ ఉద్యమంలో కొనసాగారు.అనారోగ్యంతో బాధపడు తున్నా పార్టీ ఇచ్చిన బాధ్యతలన్నింటినీ చివరి శ్వాస వరకు దృఢ సంకల్పంతో, చొరవతో నిర్వర్తించారు. కామ్రేడ్ రేణుక మొదటి నుండి ఆమె బలిదానం వరకు తెలంగాణ మరియు దండకారణ్య మహిళా విముక్తి ఉద్యమంలో ముఖ్యమైన మరియు క్రియాశీల పాత్ర పోషించింది. దండకారణ్య



మహిళా సబ్‌కమిటీలో క్రియాశీల సభ్యురాలు. దండకారణ్య స్పెషల్ జోన్ యొక్క రాజకీయ మౌత్ పీస్ ప్రభాత్ మరియు క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘం మౌత్ పీస్ అయిన 'సంఘర్షత్ మహిళ' దాని గోండి భాషా వెర్షన్ 'లాడే మాయన మహిళ', అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ, ప్రజలలో పత్రికలను క్రమం తప్పకుండా పంపిణీ చేసే బాధ్యతను నెరవేర్చారన్నారు. దీనికి ముందు, ఆమె సి ఆర్ బీ యొక్క రాజకీయ పత్రిక 'క్రాంతి' సంపాదకీయ బోర్డులో కూడా పని చేశారు. దండకారణ్య జోన్ ఉద్యమానికి అవసరమైన ప్రచార సామగ్రిని సిద్ధం చేయడంలో ఆమె సహకరించారు. పీడిత ప్రజల సమస్యలపై అనేక , కథనాలు రాసి, దండకారణ్య విప్లవోద్యమంలో క్రియాశీల రాజకీయ పాత్ర పోషించిన ప్రజా నాయకురాలు, విప్లవ రచయిత, విప్లవ మేధావిని కోల్పోవడం ఉద్యమానికి తీరని లోటని,మా ఎస్ జె డి, , కామ్రేడ్ చైతేకి వినయపూర్వకమైన నివాళులర్పిస్తోందన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తాను కలలుగన్న సమాజ స్థాపనకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేస్తున్నామన్నారు. ఇలాగే మార్చి 25న ఇంటెలిజెన్స్ ఆధారంగా సీనియర్ కామ్రేడ్, ఇంద్రావతి ఏరియా కమిటీ సభ్యుడు కామ్రేడ్ లంకేశ్వరపు సారయ్య అలియాస్ సుధీర్‌తో పాటు ఇంద్రావతి ప్రాంతంలోని బొడ్గా గ్రామంలో కొంతమంది గ్రామస్తులను అదుపులోకి తీసుకున్నారని, కామ్రేడ్ సుధీర్‌ను అదే స్థలంలో పోలీసులు విచారించారని, ఉదయం 10 గంటలకు సుధీర్‌తో పాటు పట్టుబడిన గ్రామస్తుల ఇద్దరు యువకులను గ్రామం వెలుపలికి తీసుకెళ్లి హత్య చేశారని ఆ సమయం లో సాయుధ మావోయిస్టులతో ఎన్‌కౌంటర్ లో రూ. 25 లక్షల రివార్డున్న ఎస్‌జెసి సభ్యుడిని హతమార్చమనీ, అనే తప్పుడు కథనాన్ని పోలీసు అధికారులు వివరించారు. నిజానికి కామ్రేడ్ సుధీర్ ఇద్రావతి ప్రాంతానికి చెందిన జనతన సర్కార్ గురూజీగా తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అనారోగ్య కారణాలతో స్థానిక కార్మికుల సహకారంతో కొద్దిరోజులుగా అక్కడే ఉండిపోయాడన్నారు. జనవరి 2025 నుండి ఇప్పటి వరకు కామ్రేడ్ సుధీర్‌తో సహా ఈ కాగర్ డామన్ ప్రచారంలో అమరులైన సహచరులందరికి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తోందన్నారు. విప్లవకారుల త్యాగాలు వృథా కావు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కలలు సాకారం కావని

దేశాన్ని పాలిస్తున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు అణగారిన ప్రజలపై, వారి కోసం పోరాడుతున్న విప్లవకారులపై తీవ్ర అణచివేతకు పాల్పడుతున్నారన్నారు. దేశంలో విప్లవోద్యమాన్ని తుదముట్టించి, దండకారణ్య అడవుల్లో, ఇతర ప్రాంతాలలో ఉన్న అపారమైన సహజ వనరులను దేశ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు విచ్చలవిడిగా ధారాదత్తం చేసి కార్పొరేట్ హిందూ రాష్ట్రాన్ని నిర్మించాలనే లక్ష్యంతో విప్లవకారులను, గిరిజనులను ఊచకోత కోస్తున్నారు. మృతదేహాలను లెక్కించే ఆట అక్రమంగా, అప్రజాస్వామికంగా, అమానవీయంగా కొనసాగుతోంది. అడవుల్లోని గిరిజన గ్రామాల నుంచి మృత దేహాలను ఎంత ఎక్కువగా తీసుకువస్తే అంత గొప్ప విజయం సాధించినట్లుగా భావిస్తున్నారని అన్నారు. ఇదంతా మన దేశంలోని గౌరవనీయులైన నాయకులు, ఉన్నతాధికారులు అని చెప్పుకునేవారే చేస్తున్నారని, లొంగిపో లేకపోతే చ ంపేస్తాం' అని బహిరంగంగా బెదిరిస్తున్నారు.

ఏ రాజ్యాంగం, చట్టం ప్రకారం ఇలా చెబుతున్నారు, చేస్తున్నారని ప్రశ్నించారు. అన్ని ప్రజాస్వామిక, ప్రగతి శీల, లౌకిక మరియు విప్లవాత్మక సామా జిక సంస్థలు, వర్గాలు మరియు వ్యక్తులు ఈ అణచివేతకు వ్యతిరేకంగా తమ గళాన్ని పెంచాలి మరియు ఈ తప్పుడు ఎన్‌కౌంటర్‌తో సహా అన్ని సంఘటనలపై న్యాయ విచారణ కోసం పోరాడాలి. ఘటనా స్థలాన్ని సందర్శించి వాస్తవాలను ప్రపంచానికి తెలియజేయాల్సిందిగా ఈ సంస్థలు మరియు ప్రజల అనుకూల మీడియా సిబ్బందికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము.దేశ ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వ కుట్రను అర్థం చేసుకుని బయటపెట్టండి. ఆదివాసీలు, విప్లవకారులపై జరుగుతున్న మారణహోమ హత్యలను అరికట్టేందుకు మీ గళం వినిపించాలన్నారు. తీవ్రమైన అణచివేత కారణంగా, అనేక ముఖ్యమైన అంశాలపై సకాలంలో ప్రతిస్పందన లేదా ప్రకటన ఇవ్వలేకపోయామని మావోయిస్ట్ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధివికల్ప్ విలేఖరులకు విడుదల చేసిన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిడ్కో కు మరణమే లేదు



శిశిర నిశి రాత్రి మిడ్కో వెలుతురు ను చిమ్మింది.
వసంత కాలం మొదలయ్యే వేళ
ఒక మిడ్కో నేల రాలింది..
మిడ్కో కు మరణం లేదు,
మిడ్కో అంటే చీకటి లో వెలుగును విరజిమ్మే మిణుగురు ప్రాణి

బడుగు జీవుల బతుకు లో ని
చీకట్లను తొలగించ డానికి
రేణుక మిడ్కో గా మెరిసింది.
మరో వసంత మేఘ గర్జనయ్యింది.
న్యాయ శాస్త్రం చదివి నక్సల్ బరి యే
నా అసలైన మార్గమన్నదీ

ఇంద్రావతి ఒడ్డున పారిన
నీ నెత్తుటి దార
జోహార్ అంటూ నది అంతా కన్నీరై ప్రవహించింది..

నీ దారుణ హత్య తో ధగా పడ్డ దంతే వాడ జనమంతా
జంగ్ సైరనై మోగిండ్లు
నువ్ లేవని తెలుసు కొని
తెలుగు నేల గుండె లన్ని తల్లడిల్లి పోయాయి

కడివేండి చారిత్రక ఎర్ర దారిలో నే
ఎర్రంరెడ్డి తొవ్వ ను ఎరుపెక్కించి,
అప్పారావు అడుగు జాడ లో అరుణ పతాక%శి
%ఎత్తి పట్టి నవ్
దూల దాద తో నువ్ కలిసి దండకారణ్యాన్ని కదిలించావు
చైతు గా విప్లవం లో చేగు వేర ను మరిపించావు
త్యాగాల శికరం ఫై చెరిగి పోనీ రేణుకవు...

**గుమ్మడి వెళ్లి రేణుక (రచయితగా మిడ్కోపేరు)కు జోహార్లు**
**ఏబూసి....**


# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

**ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం**

**ట్రంప్ విధానాలతో హెచ్–1 వీసాదారుల్లో భయం**

**దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ–5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందనీ





ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ–5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ–5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు–బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామనీ, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు– ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ–వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు– తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంపే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది.

# దిగ్గజ నటదర్శకుడు మనోజు కుమార్ కన్నుమూత

**ధేశభక్తిని పెంపొందించే చిత్రాలతో పేరు ప్రఖ్యాతులు**

**నివాళి అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు... సంతాపం తెలిపిన ప్రధాని మోడీ**






ముంబై,: మరోతరం అంతరించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో దేశభక్తిని చాటిన దిగ్గజ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ మనోజ్ కుమార్(87) కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు, వయోభారంతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉపకార్, రోటీ కపడా ఔర్ మకాన్, జై హింద్ సినిమాలకు మనోజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆయన ఎక్కువగా దేశభక్తి చిత్రాలను రూపొందించారు. మనోజ్ కుమార్‌కు భరత్ కుమార్‌గాను చిత్ర పరిశ్రమలో పేరుంది. తన విలక్షణ నటన, దర్శకత్వంతో బాలీవుడ్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. మనోజ్‌కుమార్ మృతితో భారతీయ సినిమా ఒక యుగాన్ని కోల్పోయిందని పలువురు సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ కుమార్ పూర్తి పేరు హరికృష్ణ గిరి గోస్వామి. 1937 జులై 24వ తేదీన బ్రిటిష్ ఇండియాలోని ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న అబాటాబాద్‌లో జన్మించారు. 1947లో దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం భారతదేశానికి వలస వచ్చింది. 1992లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 2016 లో ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది, ఇది భారతీయ సినిమాకు అత్యున్నత పురస్కారం. మనోజ్ కుమార్ దేశభక్తి చిత్రాల ద్వారా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించారు. మనోజ్ కుమార్‌ది చిరస్థాయిగా గుర్తుండిపోయే వ్యక్తిత్వం. 1999లో నటనకు ఆయన వీడ్కోలు పలికారు. మనోజ్ కుమార్ చిత్రాలు ఈనాటి యువతలోనూ ప్రభావాన్ని చూపిస్తున్నాయి . మనోజ్ కుమార్ సినిమాలు సందేశాలు, దేశప్రేమ, స్ఫూర్తితో వచ్చాయి. ఈ చిత్రాలు ఎన్నో తరాలను ఆకట్టుకున్నాయి. ఆయన అభిమానులు, సినీ ప్రియులు ముంబైలోని ఆయన నివాసం వద్దకు చేరుకుని చివరి వీడ్కోలు పలుకుతున్నారు. మనోజ్ కుమార్ మృతి చెందారనే వార్త తెలిసిన వెంటనే బాలీవుడ్‌తో పాటు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందించారు. మనోజ్ కుమార్ మృతి దేశానికి చాలా నష్టమని అన్నారు. ఆయన చిత్రాలు భారతీయ విలువలను, సంస్కృతిని ప్రపంచానికి చాటాయని కొనియాడారు. మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. నటుడు అక్షయ్ కుమార్ మనోజ్ కుమార్ తనకు దేశభక్తి చిత్రాల్లో స్ఫూర్తి అని.. ఆయన వారసత్వం ఎప్పటికీ ఉంటుందని అక్షయ్ కుమార్ పేర్కొన్నారు.

# దేవుడి భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

**• డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్**



**అమరావతి, ఏప్రిల్4(నినాదం న్యూస్):** తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తున్నాయన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకు ఈ బిల్లును తీసుకొచ్చినట్టు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తులు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తుల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన విభజన కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారంగా ఈ సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కళ్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను పునరుద్ఘాటించడం అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.

earc
ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
EARC-Bank-029-Trust యొక్క ట్రస్టీగా సామర్థ్యంతో వ్యవహరిస్తున్న
కార్పొరేట్ కార్యాలయం: 5వ అంతస్తు, ప్లాట్ నం. 137, సెక్టార్-44, గురుగ్రామ్-122002, హర్యానా, భారతదేశం. ఫోన్: +91.124.4527200 ఫ్యాక్స్: +91.124.4527231 ఇమెయిల్: contact@encorearc.com. రిజిస్టర్డ్ ఆఫీస్: క్యాడ్డీ కమర్షియల్ టవర్, రెగస్ బిజినెస్ సెంటర్, 5వ అంతస్తు, ఏరోసిటీ (డయల్), న్యూఢిల్లీ, భారతదేశం 110037.

స్వాధీనత ప్రకటన

EARC-BANK-029-Trust యొక్క ట్రస్టీగా సామర్థ్యంతో వ్యవహరిస్తున్న ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ **("Encore ARC")**, 14-12-2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ('SARFAESI యాక్ట్, 2002') లోని సెక్షన్ 5 క్రింద బ్యాంక్ ద్వారా స్థాపించబడిన **షేక్ మదీనా** యొక్క ఆర్థిక ఆస్తులలో **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('బ్యాంక్')** యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌లకు పొందియున్నారు.
మరియు SARFAESI చట్టం, 2002 క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 **('రూల్స్')** లోని రూల్ 3 తో చదవబడిన SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(12) క్రింద అధికారాలను వినియోగించుకుంటూ, **29-04-2024** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **(రుణగ్రహీత) షేక్ మదీనా, షేక్ మీరాఖి (సహ-రుణగ్రహీత) మరియు హైక్ మస్తాన్ (హామీదారు)** వారిని నోటీసులో పేర్కొన్న మొత్తం **20-04-2024 నాటికి రూ.13,12,420 (రూపాయలు పదమూడు లక్షల పన్నెండు వేల నాలుగు వందల ఇరవై మాత్రమే)** మరియు ఒప్పంద రేటు ప్రకారం అదనపు వడ్డీ, అనుషంగిక ఖర్చులు మరియు **21-04-2024** నుండి వర్తింపుతో వ్యయాలను ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించమని కోరడమైనది.
రుణగ్రహీత/హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఎన్‌కోర్ ARC యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారు రుణగ్రహీత/హామీదారు/తనఖాదారునికి మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **04.04.2025న** క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు మరియు సాధారణంగా ప్రజలను ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు **02-04-2025 నాటికి మొత్తం రూ.15,36,471/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల డెబ్బై ఒకటి మాత్రమే)** మరియు **03-04-2025** నుండి వర్తింపుతో కాంట్రాక్టు రేటు ప్రకారం అదనపు వడ్డీ, అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలు ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి,
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.


షెడ్యూల్ 'ఎ'
చరాస్తుల వివరణ

విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మరియు గాజువాక మండలం, ఫకీర్‌తాక్య రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న ప్లాట్ నెం. 125, సర్వే నెం. 67/1 ద్వారా కవర్ చేయబడి ఉండి 145.2 చ.గ.లు లేదా 121.406 చ.మీ.ల విస్తీర్ణంలో 280 చ.అ.ల విస్తీర్ణంలో నిర్మించబడి ఉండి డోర్ నెం. 31-52-22 కలిగిన ఆర్.సి.సి. రూఫ్డ్ భవనం యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు. తూర్పు**- ప్లాట్ నెం. 124, **దక్షిణం**- రోడ్డు, **పశ్చిమం**- రోడ్డు, **ఉత్తరం**- ప్లాట్ నెం. 112.

సం/-
కె. లోకేష్ కుమార్
అధీకృత అధికారి
ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

తేదీ: 05.04.2025
ప్రదేశం: విశాఖపట్నం

## హైకోర్టులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురు



**అమరావతి, ఏప్రిల్4(నినాదం న్యూస్):** ఏపీ హైకోర్టులో మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి చుక్కెదురైంది. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా తమ ముందు హాజరుకావాలని కసిరెడ్డికి సీఐడీ నోటీసులు (సీఆర్పీసీ సెక్షన్ 160) ఇచ్చింది. అయితే సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోరుతూ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన నోటీసులపై జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని సీఐడీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిన్న గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అయితే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించగా.. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. ఈ కేసులో మిథున్‌రెడ్డిని నిందితుడిగా చేర్చలేదని, రికార్డులను పరిశీలిస్తే ఈ దశలో ఆయనపై ఎలాంటి నేరారోపణలూ లేవని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సీఐడీ తరపు న్యాయవాది తెలిపారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున అరెస్ట్ చేస్తారనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈ క్రమంలో ఈ బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పు ఏప్రిల్ 3కు వాయిదా వేయగా.. నిన్న మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

## తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న పుట్టబొమ్మ



**అమరావతి, ఏప్రిల్4(నినాదం న్యూస్):** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటి బుట్ట బొమ్మ పూజా హెగ్డే దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న నటికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు నటిని శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు పూజా హెగ్డే తిరుపతి జిల్లాలోని ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం శ్రీ కాళహస్తికి వెళ్లిన నటి.. అక్కడ రాహుకేతు పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. సినిమాల విషయానికి వస్తే.. పూజా ప్రస్తుతం దళపతి విజయ్‌తో జననాయగన్ సినిమాలో నటించడంతో పాటు సూర్య హీరోగా వస్తున్న రెట్రో చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.

## వికసిత్ భారత్ యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

**• కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం**



**అమరావతి, ఏప్రిల్4 (నినాదం న్యూస్):** వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమె ంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ – వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువు కుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స్న అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపిక య్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది. కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవియా, రక్షా ఖడ్సే చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.

## ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం



**అమరావతి, ఏప్రిల్4(నినాదం న్యూస్):** ఏపీ సచివాలయం రెండవ బ్లాక్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. విషయం తెలిసిన వెంటనే ఫైర్ సేఫ్టీ సిబ్బందికి ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇచ్చింది. ఫైర్ సేఫ్టీ సిబ్బంది వెంటనే సచివాలయంలోని రెండో బ్లాక్ వద్దకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చింది. ప్రమాదవశాత్తు ఈ సంఘటన జరిగిందా? కుట్ర కోణం ఏమైనా ఉందా? అనే కోణంలో విచారణ జరుగుతోంది. సచివాలయంలోని రెండో బ్లాక్ లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనితల పేషీలు ఉన్నాయి. తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో సిబ్బంది ఎవరు లోపల లేరని సమాచారం.

## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం

**• స్లాట్ విధానం ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్**



**విశాఖపట్నం, ఏప్రిల్4(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం ప్రారంభం అయింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం తొలి విడతలో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలిన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ చివరి లోగా దశలవారీగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిపాలనా విధి విధానాలు అందరికి అందుబాటులో ఉండాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారు. పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యాపారస్థులు, బిల్డర్లు అందరూ స్టేక్ హోల్డర్లుగా ఉండే రెవెన్యు శాఖలో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు- జరిగింది. ఇక నుంచి రోజుల తరబడి వేచి చూసే అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేస్కోవచ్చు. అమ్మకదారులు, కొనుగోలు దారులు, సాక్షులు.. ఇలా అందరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులో ఉంటుంది. మంచి ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 26 జిల్లా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉంటుంది. 290 కి పైగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటు-లో ఉంటుంది. రెవెన్యూ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. భూ వివాదాలు లేకుండా సంస్కరణలు తీసుకువస్తున్నాం. పారదర్శకంగా ఉండడం కోసమే మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. అభివృద్ధి కోసం నాలా చట్టాన్ని కూడా తీసేసి కొత్త విధానం తెస్తున్నాం. భూ పరిపాలన, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్లో మంచి సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 'రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నాము. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి తగ్గేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా స్లాట్ విధానం అమలులోకి తేస్తున్నాము' అని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు.

## ప్రజా సమస్యలపై ఎక్కువ దృష్టి

**• ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**




**విజయవాడ, ఏప్రిల్4(నినాదం న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా జగన్ కంటే ఎక్కువగా ప్రజా సమస్యలపై స్పందిస్తానని కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పవర్ షేర్ల విషయంలో జగన్, షర్మిల మధ్య వివాదంపై మీడియా ప్రతినిధులు ఆమెను ప్రశ్నించారు. అయితే మీడియా ప్రతినిధుల తీరుపై షర్మిల అసహనం వ్యక్తం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడితే దాన్ని హైలెట్ చేయడం లేదని, ఇతర అంశాల గురించి మాట్లాడినప్పుడు మాత్రం కవరేజీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జగన్‌తో తనకున్న విభేధాల గురించి మాట్లాడతానని, అంతకంటే ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లు అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి ఖండిస్తున్నాని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును నిన్నటి వరకూ వ్యతిరేకిస్తున్నట్లు వైసీపీ కబుర్లు చెప్పిందని.. ఎన్డీఏకు బలం ఉన్న లోక్ సభలో వ్యతిరేకించి.. కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతోనే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తర్వాత విప్ జారీతో వైసీపీ డ్రామా ఆడిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ మళ్లీ వచ్చి మట్టి, నీరు ఇచ్చి వెళ్లిపోతారా?. ప్రధాని మోదీ మమ్మల్ని కలిసే అవకాశం ఇస్తే కచ్చితంగా మేం ప్రశ్నిస్తామన్నారు. కానీ, మోదీ వచ్చినప్పుడు మా పార్టీ వాళ్లను హౌస్ అరెస్టులు చేస్తారు కదా?. నేను మాట్లాడే ప్రజా సమస్యల కన్నా.. నేను మాట్లాడే ఇతర అంశాలనే మీడియా హైలెట్ చేస్తోందన్నారు. నిన్న కూడా వక్ఫ్ యాక్ట్ అంశం వదిలిపెట్టి వివేకా హత్య అంశాన్నే మీడియా హైలెట్ చేసిందని తెలిపారు. జగన్ వాదనలపై మాట్లాడితే పోలవరం అంశం పక్కకు వెళ్లి మిగిలిన అంశాలు హైలెట్ అవుతున్నాయి. ప్రజా సమస్యలపై మాట్లాడినప్పుడు నాకు కవరేజి ఇవ్వాలని కోరారు. జగన్ రెడ్డి స్వయంగా ఏంఓయూపై సంతకం పెట్టారు. నా పిల్లలకు ఆస్తి ఇస్తున్నట్లు ఆయనే ప్రకటించారు. గిఫ్ట్ డీడ్‌ను మా అమ్మ విజయలక్ష్మికి జగన్ చేశారు. గిఫ్ట్ ఇచ్చి మళ్లీ ఇచ్చిన షేర్లు వెనక్కి ఇవ్వాలని ఆమెపై కేసు వేశారు. తల్లిపై కేసులు వేసిన కొడుకుగా జగన్ రెడ్డి మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో కారులో మంటలు

**• వెంటనే దిగి ప్రాణాలు దక్కించుకున్న భక్తులు**



**నంద్యాల, ఏప్రిల్4 (నినాదం న్యూస్):** శ్రీశైలం ఆలయానికి వెళ్తుండగా పెద్ద ప్రమాదం చోటు చేసుకుంది.. అయితే, ఈ ప్రమాదంలో తృటిలో తప్పించుకుని ప్రయాణికులు బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్డులో మంటలు చెలరేగి భక్తుల కారు దగ్ధం అయ్యింది.. గుంటూరుకు చెందిన భక్తులు ఇన్నోవా కారులో శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్తుండగా.. ఈ ఘటన చోటు చేసుకుంది.. చిన్నారుట్ల సమీపంలో కారు ఇంజిన్ భాగంలోని బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్ తో పొగలు వచ్చాయి.. అయితే, పొగలు రావడంతో అప్రమత్తమైన భక్తులు వెంటనే ఆ కారులో నుంచి బయటకు దిగారు.. ఇక, క్షణాల్లో మంటలు చెలరేగి కారు మొత్తం వ్యాపించాయి.. కారులో నుంచి భక్తులు దిగడంతో ప్రాణాపాయం తప్పింది.. మంటలు చెలరేగి ఇన్నోవా కారు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది.. ప్రాణాపాయం తప్పడంతో అటు అధికారులు.. ఇటు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.. అసలే వేసవి కాలం కావడంతో.. అడవిలో మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు.

## ఫార్మాసిస్ట్ ఆత్మహత్య బాధాకరం

**• డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్**

**అమరావతి, ఏప్రిల్4(నినాదం న్యూస్):** ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది.

## నామినేటెడ్ పదవుల పంపకం

**• మరో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన**

**విశాఖ, ఏప్రిల్4(నినాదం న్యూస్):** ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులో భాగంగా మరో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించింది. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో కూటమి నేతలకు ప్రాధాన్యం ఇస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీ-డీపీ కలిసి పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో సీట్ల సర్దుబాటులో భాగంగా పలువురు సీనియర్లు ఎన్నిక వేళ.. సీట్లు వదులుకోవాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం నామినేటెడ్ పోస్టులు కట్టబెడతామంటూ వారికి హామీ సైతం ఇచ్చారు. ఇక సదరు ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 175కి 164 స్థానాలకు గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పలువురు సీనియర్ నేతలకు ఇప్పటికే విడతల వారిగా కీలక పోస్టులు కేటాయించింది. ఈ కేటాయింపుల్లో సైతం మిత్ర ధర్మం పాటిస్తూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో ఏఎంసీ ఛైర్మన్ల పేర్లను ప్రకటించారు. మిగతా వారి పేర్లను సైతం మరికొద్ది రోజుల్లో ప్రకటించనున్నట్లు- ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## వక్ఫ్ బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్

**• లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు**

**విశాఖపట్నం, ఏప్రిల్4(నినాదం న్యూస్):** వక్ఫ్‌బిల్లుపై జగన్ డబుల్ స్టాండర్డ్ బయటపడిందని, లోక్‌సభలో వ్యతిరేకత..రాజ్యసభలో ఓటు దేనికి సంకేతమో చెప్పాలని టిడిపి డిమాండ్ చేసింది. వక్ఫ్ బిల్లుపై అభిప్రాయం చెప్పలేని పిరికినేత జగన్ అని దుయ్యబట్టింది. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి దోకా ఇచ్చారని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి మాటలు ఒకలా ఉంటే చేతలు మరోలా ఉంటాయన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ డబుల్ స్టాండ్ ప్రదర్శించిందని.. ముస్లిం సమాజంపై వైసీపీ మోసపూరిత విధానం బయటపడిందని విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నిన్నటి వరకు కబుర్లు చెప్పి నేడు మద్దుతగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గా వాడుకునే జగన్ రెడ్డి కనీసం వారి సంక్షేమం కోసం ఈ సవరణ చేయాలని చెప్పే గొంతు రాలేదని ప్రశ్నించారు. 'దేనికి నీకు అంత భయం... ఇంత పిరికివాడివా జగన్ రెడ్డి' అని నిలదీశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటనేది స్పష్టంగా చెప్పే ధైర్యం కూడా లేదా అంటూ మండిపడ్డారు. లోక్‌సభలో విప్ జారీ చేసి... రాజ్యసభలో ఎందుకు వదిలేశారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలపై వైసీపీ చిత్తుశుద్ధి ఏంటో ఇప్పుడు చూపించారన్నారు. వైసీపీ ముస్లిం నాయకులంతా ఆ పార్టీని వీడాలన్నారు. 'వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పే ధైర్యం లేని వాడు మీకు నాయకుడా... సిగ్గులేదా' అంటూ నాగుల్ మీరా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై జగన్ ముస్లింలను మోసం చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. వైసీపీకి స్టాండ్ అనేది లేదన్నారు. టీడీపీ ఎప్పుడు ఒకే స్టాండ్‌పై ఉందని వెల్లడించారు. వక్ఫ్ బిల్లు వల్ల ముస్లింలకు నష్టం జరగకూడదని టీడీపీ సవరణల సమయంలో చెప్పిందన్నారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు వైసీపీ అనుకూలంగా ఓటు- వేసిందన్నారు. లోక్‌సభలో బిల్లుకు వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ చేతగాని నాయకుడని విమర్శించారు. జగన్ తల్లిని చెల్లిని కాదు... ముస్లింలను మోసం చేశారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాగా.. జగన్ డబుల్ స్టాండర్డ్ రాజకీయం మరోసారి బయటపడింది. వక్ఫ్ బిల్లుకు రాజ్యసభలో మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటేశారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నిన్నటివరకు కబుర్లు చెప్పారు. అయితే ఎన్డీఏకు బలమున్న లోక్‌సభలో వ్యతిరేకించిన వైసీపీ... కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో అనుకూలంగా ఓటేసింది. జగన్ సూచనలతో రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎంపీలు ఓటు- వేసినట్లు తెలుస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఓటింగ్ తరువాత విప్ జారీతో వైసీపీ డ్రామా చేసింది. దీంతో ఓటింగ్ తరువాత విప్.. లోక్‌సభ చరిత్రలోనే లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ తీరును జాతీయ మీడియా, బిల్లును వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలు ఎండగడుతున్న పరిస్థితి. రాజ్యసభలో మద్దతుపై మైనారిటీ- వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జగన్ మోసం చేశాడనే భావనలో ముస్లింలు ఉన్నట్లు సమాచారం. వక్ఫ్ బిల్లు మైనారిటీ-లకు వ్యతిరేకం అంటూ నిన్నటి వరకు వైసీపీ వ్యాఖ్యలు చేసి.. నేడు రాజ్యసభలో సైలెంట్‌గా మద్దతు ఇచ్చేసింది. జగన్ తీరుతో ముస్లిం వర్గాలు షాక్ తిన్న పరిస్థితి. వైసీపీ వెన్నుపోటు- రాజకీయాలపై ముస్లింలు మండిపడుతున్నారు. వ్యతిరేకిస్తున్నట్లు- స్టేట్‌మెంట్‌లు ఇచ్చి వైసీపీ మోసం చేసిందంటూ ముస్లీం వర్గాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి.

## కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ కార్యదర్శిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యే



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) : కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను ఎంపీ ధర్మపురి అరవింద్, నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పట్టణాల అభివృద్ధి, పురోగతిపై చర్చించారు. వారివెంట జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జ్యోతీలక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకుడు మోరేపల్లి సత్యనారాయణ తదితరులున్నారు.

## కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి, ఏప్రియల్ 4 (నినాదం న్యూస్) : శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి సత్తుపల్లి నియోజకవర్గ సంక్షేమ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనులపై చర్చించి ప్రతిపాదనలు అందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఏప్రిల్ 4( నినాదం న్యూస్): మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె చేత ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కాసాని నాగ ప్రసాద్, సీనియర్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, ఎర్ర వసంతరావు, మాజీ సర్పంచ్ సుశీల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు సాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర శుక్రవారం 12, 13వార్డుల్లో కొన సాగింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రెండో రోజు యాత్రను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ రాజ్యంగాన్ని, అంబేద్కర్‌ను అవహేనళగా మాట్లాడుతుందని అన్నారు. మతతత్వ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను దేశం నుంచి తరిమేసేందుకు ప్రతి ఒక్కరు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, రాజేందర్, మాజీ కౌన్సిలర్లు సజ్జనపు స్వామి, ముంజల రవీందర్ పొనగంటి శ్రీనివాస్, తాటి అశోక్, జోగుల సమ్మయ్య, కంచర్ల సదానందం, నాగపురి సమ్మయ్య గౌడ్, సుభాష్, ఆల్గం సుధాకర్, పెరుమళ్ళ తిరుపతి గౌడ్, రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

- పెద్ద ఎత్తున లేబర్ మొబైల్ చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్): ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు. గురువారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి వారానికి సంబంధించి బుధ, శనివారం డిమాండ్ అందజేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని ఈ మూడు నెలల్లో 80 రోజుల పని దినాలు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయాలని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేపించాలని సూచించారు. పనులు జరిగే ప్రదేశాల్లో తగు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్దాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయ సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలి గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు.నూతన రేషన్ కార్డులు జారీ కొరకు మీ సేవా, ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జత చేసేందుకు వచ్చిన దరఖాస్తులను సైతం విచారణ పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

- ఏడుగురి అరెస్టు పరారీలో తొమ్మిది మంది
- నిర్వాహకులు మహారాష్ట్ర వాసులు
- వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) : యువకులను టార్గెట్ గా చేసుకొని బెట్టింగ్ యాప్ లు నడుపుతున్న క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన వారు బెట్టింగ్ లు నిర్వహిస్తుండగా ఇక్కడి వారు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుగా పని చేస్తున్నారని, నిజామాబాద్, ఆర్మూర్ లో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేయగా, తొమ్మిది మంది పరారీలో ఉన్నారని సీపీ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భారతీరాణి కాలనీలో ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ అంజయ్య, ఐదో టౌన్ ఎస్సైలు గంగాధర్, లక్ష్మయ్య సిబ్బందితో కలిసి దాడి చేశారు. తన ఇంటి వద్దే సెల్ ఫోన్ లలో బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ముజీబ్ అహ్మద్ తోపాటు షేక్ నదీం, షేక్ జునైద్, షేక్ రెహాన్ లను అదపులోకి తీసుకున్నారు. సాలూరాకు చెందిన షకీల్, నిజామాబాద్ ఆటోనగర్ కుచెందిన షేక్ నజీబ్, మహారాష్ట్రలోని ధర్మాబాద్ కు చెందిన సచిన్, ఆరెంజ్ ట్రావెల్స్ లో పనిచేసే నిజామాబాద్ కు చెందిన రమేశ్ పరారీలో ఉన్నారు. ఏ1గా ఉన్న షేక్ ముజీబ్ అహ్మద్ పై గతంలో గేమింగ్ చట్టం ప్రకారం కేసులున్నట్లు సీపీ తెలిపారు. ఆర్మూర్ లో ఏసీపీ వెంకటేశ్వరెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి బెట్టింగ్ ఆడుతున్న గట్టడి వద్ద గౌతమ్, దయాల్ సునీల్ , జాజు రంజిత్ లని అరెస్టు చేశారు. గట్టడి శ్రీకాంత్ తోపాటు హర్యానాకు చెందిన విపుల్ మంగ్, మహారాష్ట్రకు చెందిన బంటు పలాస్, బబ్లూ ఠాకూర్, వినాయక్ పరారీలో ఉన్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారి నుంచి పోలీసులు నగదు, సెల్ ఫోన్ లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారిని పోలీసులు విచారించగా బెట్టింగ్ మూలాలు మహారాష్ట్రలో ఉన్నట్లు తేలింది. అక్కడి వారే స్థానికులను ఏజెంట్లుగా, సబ్ ఏజెంట్లుగా నియమించుకుని యువతను బెట్టింగ్ ఊబిలోకి దింపుతున్నారని, ఇప్పటి వరకు 1200 మంది యువత యూజర్ ఐడీలు, పాస్ వర్డ్ లు పొందినట్లు తెలిసింది. నాందేడ్ జిల్లా ధర్మాబాద్ కు చెందిన సచిన్ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ కు మాస్టర్ గా ఉండగా, అతనిపైన మరోవ్యక్తి సూపర్ మాస్టర్ గా ఉన్నాడని, మాస్టర్ కింద బుకీ గా ఉండాలని నిజామాబాద్ నగరానికి చెందిన పలువురికి యూజర్ ఐడీలు పాస్ వర్డ్ లు ఇచ్చినట్లు సీపీ తెలిపారు. నేరస్థులను పట్టుకోవడంలో కృషి చేసిన ఆర్మూర్ సి.ఐ పి. సత్యనారాయణ,టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య,నిజామాబాద్, ఆర్మూర్ ఎస్.ఐలు, ఆర్మూర్ పోలీసు సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య రివార్డులు ఇచ్చి అభినందించారు.

# ప్రతి ఒక్కరికి సన్న బియ్యం

- కొత్త రేషన్ కార్డ్ త్వరలో జారీ చేస్తాం
- ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం
- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్4(నినాదం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని గోప్లా పూర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీఆర్ఎస్ నాయకులు పందికొక్కుల ప్రభుత్వ సొమ్మును లూటీ చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని కల్పించామని ఆయన అన్నారు. రూ. 500లకే సిలిండర్ ను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుపేదాలైన విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని, త్వరలో కొత్తగా పంపిణీ చేయబోయి రేషన్ కార్డు ద్వారా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గోపులాపూర్ లోని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని, డ్రైనేజీల నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లిక్కి నవీన్ కుమార్ గౌడ్, నాయకులు విజయ్ కుమార్, లాలూ నాయక్, లక్ష్మారెడ్డి, హర్యా నాయక్, మొల్గర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరు మృతి



మల్లాపూర్, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్): రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని గురువారం ఒకరు మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. మల్లాపూర్ ఎస్సై కె రాజు తెలిపిన వివరాల ప్రకారం మృతులు సూర దివాకర్ రాయికల్ మండలం లోని కొత్తపేట గ్రామంలో తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా వేంపల్లి గ్రామ శివారు లో ఎదురుగా ప్లాటినా మోటార్ సైకిల్ అతివేగంతో అజాగ్ర త్తగా నడుపుతూ సూర దివాకర్ ను ఢీకొట్టడంతో తల వెనకాల బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఢీ కొట్టిన వ్యక్తి బండారు రమేష్ ఒంగోలు ప్రస్తుతం మూటపల్లి లో ఉన్నట్లు తెలిపారు. మృతుడి భార్య సూర విజయలక్ష్మి ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే రాజు తెలిపారు

## మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి




కోదాడ,ఏప్రిల్ 4(నినాదం న్యూస్): కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం (స్పోర్ట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ కోర్సులు మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు.కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్ గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వాటి నుంచి బయటపడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి మేడం కళాశాల అభివృద్ధి నివేదిక చదివి వినిపించి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత హోదాలో ఉన్నారని అందరూ కళాశాల అభివృద్ధి కోసం కృషిచేసి నాటి పూర్వ వైభవ్ కళాశాలకు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్,కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, రిటైర్డ్ టీచర్ ఎం రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్.. అధ్యాపక బృందం బి. సైదిరెడ్డి, డాక్టర్ నిర్మల కుమారి, శ్రీలత, నాగిరెడ్డి, ఫ్రాన్సిస్ యాకోబ్, వి.వి.రెడ్డి, జి సైదులు, ఎస్ఎం రఫీ, పల్లపాటి సైదులు, టి. రాజు,కే సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, సుమలత, జి ఎల్ ఎన్ రెడ్డి, విజయకర్ మల్లయ్య, శ్రీలక్ష్మి, సూపరిండెంట్ యాదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందించడం వారికి వారే సాటి

- 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్



ఆళ్లపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంఘమిత్ర పుట్టినరోజు పురస్కరించుకొని 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్, భాగ్యమ్మ ,బబ్బులు ఆకాష్ వైద్యశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారితో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాధికారిగా విశేష సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ సంఘమిత్ర ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా అభిలాషించారు. అత్యంత మారుమూల ప్రాంతమైన ఆళ్లపల్లి మండలంలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ గిరిజనులకు అత్యంత చేరువలో వైద్య సేవలు అందిస్తూ తన వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నటువంటి వైద్యురాలు సంఘమిత్ర ఈ ప్రాంతంలో ఉండటం చాలా గర్వకారమన్నారు. ముమ్ముందు జిల్లా వైద్యాధికారిణిగా ఆమె పదోన్నతి పొంది గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేయాలని అభిలాషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సంఘాలు నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన




సత్తుపల్లి, ఏప్రియల్ 4 (నినాదం న్యూస్) : వక్ఫబిల్లు ఆమోదించటం పట్ల ముస్లీం సంఘాలు శుక్రవారం జామె మసీద్ నుంచి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జామె మసీద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కె నాయబసూల్, ఎండి కమల్పాషాలు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ముస్లీంల హక్కులను కాలరాస్తూ వక్ఫ్ బిల్లును ఆమోదించటం దారుణ మన్నారు. బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, తెలుగుదేశం, జనసేన, నితీష్కుమార్ (జేడీయూ) పార్టీలకు ముస్లింలు తగిన సమయంలో బుద్ధి చెపుతారన్నారు. ఈ ప్రదర్శనకు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్, రఫీ, ఎస్ కె మౌలాలీ, ఎండి రియాజు ద్దీన్, ఎండి షాకీర్, అమీర్ జాని, ఆదిల్ షరీఫ్, ఎస్ కె రఫీ, ఎస్కె ఇమామ్, గాదె చెన్నారావు, పింగళి సామేలు, రావుల రాజబాబు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలే దేశానికి శ్రీరామరక్ష

- కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచరెడ్డి చరణ్

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) : మహాత్మా గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలే దేశానికి శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచ రెడ్డి చరణ్ అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు ఆర్మూ ర్ నియోజకవర్గం లోని డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూత్ పల్లి, నడ్కుడ, ,చిన్న యానం, గాదేపల్లి గ్రామాలలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో డొంకేశ్వర్ మండల ఇంచార్జ్ పంచరెడ్డి చరణ్ సమక్షంలో పాదయాత్ర నిర్వహిం చారు. ఆయా గ్రామాల ప్రధాన కూడళ్ల లో కార్యకర్తలతో ప్రతిజ్ఞ నిర్వహించా రు.ఈ సందర్భంగా పంచ రెడ్డి చరణ్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్స రాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్స రాల కాంగ్రెస్ పాలన లో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని కొనసాగించడం చేతకాక మతం పేరు తో బిజెపి రాజకీయం చేయాలని చూస్తుందని ఆయన అన్నారు. స్వాతం త్రం కోసం శాంతియుతంగా సత్యం అహింసా పద్ధతిలో దేశానికి స్వాతం త్రం తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించిన మహాత్మా గాంధీ ని కించప రచడమే కాకుండా రాజ్యాంగ నిర్మాత దేశంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృ త్వం కల్పించి వారికి ఆర్థిక రాజకీయ సామాజిక స్వేచ్ఛ కల్పించి దేశంలో అసమానతలను రూపుమాపిన మహనీ యుడు అంబేద్కర్ ని కించపరచడమే ఎజెండాగా పెట్టుకుందని, బిజెపి పార్టీకి ఇలాంటి విద్వేష భావజాలం ఉన్నది కాబట్టే అభివృద్ధి చేయలేక ఉద్దేశంతో రాజకీయం చేయాలని చూస్తుందని అందుకే మహనీయులైన మహాత్మా గాంధీ,అంబేద్కర్ పై విషం చిమ్ము తుందని ఆయన మండిపడ్డారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా మహాత్మా గాంధీ, అంబేద్కర్ త్యాగాలను సేవలను వారి ఆలోచన విధానాలను సిద్ధాంతాలను దేశ ప్రజలు మర్చిపోరని వారి సిద్ధాం తాలను ఆలోచన విధానాలను ఎప్పటిక ప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకె ళ్తుందని ఆయన అన్నారు. సకల సబ్బం డ వర్గాల సంక్షేమం కోసం అనేక సం క్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారెడ్డి, బోజారెడ్డి, వైయస్ గంగాధర్ , మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్రవంతి , సంజీవ్ భూమన్న భోజన్న చిన్నారెడ్డి చిలుక శ్రీనివాస్ గణేష్ భరత్ లతో పాటు నూత్ పల్లి, నడ్కుడ, ,చిన్న యా నం, గాదేపల్లి గ్రామాల ముఖ్య కాంగ్రెస్ నాయకులతో పాటు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దమ్మపేట, ఏప్రిల్ 4(నినాదం న్యూస్): మండల పరిధిలోని మల్కారం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మల్కారంలో గల 33/11కే వి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ క్రమంలో సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం

- వరంగల్ రూరల్ జిల్లా ఇన్చార్జి, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్




**నర్సంపేట, ఏప్రిల్ 4 (నినాదం):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన సంఘం నాయకులు, కార్య కర్తలకు అవకాశం కల్పిస్తామని వరంగల్ రూరల్ ఇంచార్జి, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దెలి తెజేస్వి ప్రకాష్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి ఎక్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేయడం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పెద్దల్లి తేజస్వి ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశం కలిపిస్తం అలాగే యువజన కాంగ్రెస్ ఆధ్వ్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని గ్రామస్థాయిలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం ద్వారా పాదయాత్రలు చేస్తూ పార్టీ పట్టిస్తారని కృషి చేయాలని తెజేస్వి ప్రకాష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొరవి పరమేష్,నియోజకవర్గం అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్ , ఎండి. సలీం, పొదిల నరేష్, పురుషోత్తం నరేష్, పల్స ప్రశాంత్, బొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన పట్టుదల...



**నూతనకల్, ఏప్రిల్ 4నినాదం న్యూస్:** చిన్నతనం నుంచే డాక్టర్ అవ్వాలని కోరికతో నిరంతరాయంగా కష్టపడి ఫలితాన్ని అందుకున్న సాయి హరిచంద్ర సేన్.. వివరాల్లోకి వెళితే నల్లగొండ వైద్య కళాశాలలో 2019–25 బ్యాచ్ ఎంబిబిఎస్ పట్టా పొందిన సోమ్లతండ గ్రామానికి చెందిన సాయి హరిచంద్ర సేన్ చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉంటూ డాక్టర్ అవ్వాలని ఒక ఉద్దేశంతో మానవసేవే మాధవ సేవ అని గ్రహించుకొని ప్రజలకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతో డాక్టర్ వృత్తిని ఎంచుకున్నడు తల్లిదండ్రులు సుజాత హుస్సేన్ మాట్లాడుతూ మా కుమారుడు ఎంబిబిఎస్ పట్టకు తీసుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరింత పేరు తీసుకోరావాలని తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డు గణేష్‌నగర్‌లో నక్క శాంతమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న అవార్డు నాయకుడు మెకానిక్ శ్రీను ఆ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతా పాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్యం కల్పించి ఓదార్చారు. ఆ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం నక్క శాంతమ్మ కుటుంబానికి మానవతా దృక్పథంతో మెకానిక్ శ్రీను రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్వామి, వాజీద్ అలీ ఖాన్, సాయిబాబా, రాజు, చీరంజివి, శ్రీను, భరత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలు కావొద్దు..



**నూతనకల్, ఏప్రిల్ 4 నినాదం న్యూస్:** నేటి యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పిల్లల నడవడిక నం అలవాట్లను నిత్యం గమనిస్తూ ఉండాలని మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో ఎస్సై మహేందర్ నాథ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేయడంతో పాటు జీవితాలను ఆంధకారంలో నెట్టివేస్తాయని పేర్కొన్నారు. ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. కళాబృందం సంస్కృతిక పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు ఈనాటి కార్యక్రమంలో కానిస్టేబుల్ నవీన్ రెడ్డి కళాబృందం మల్లయ్య ,గోపయ్య, గురులింగం, క్రిష్ణ ,చారి ,నాగార్జున, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం అంగడి వేలం రూ.2.73 లక్షలు



**మంగపేట, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** మండలంలోని కమలాపురంలో ప్రతీ సోమవారం నిర్వహించే సంత (అంగడి)తో పాటు రోజు వారి గంప చిట్టీ ( త్రై బజార్) బహిరంగ వేలం పాటను శుక్రవారం కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ మండల పంచాయతీ అధికారిణి ఎం.మమత, కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి కే.కిషోర్ కుమార్ ల సమక్షంలో నిర్వహించారు. అంగడి నిర్వహణను ఏడాది పాటు దక్కించుకోవడం కోసం మొత్తం ఏడుగురు గుత్తేదారులు బహిరంగ వేలం పాటలో పోటీపడ్డారు. చివరకు గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన చెరుకుల సురేష్ అంగడి నిర్వహణను రూ.2.73 లక్షలకు బహిరంగ వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రంజిత్, బిల్ కలెక్టర్ సుధాకర్ , కారోబార్ చీకుర్తి కొమరెల్లి, పాటదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## యువ వికాస్‌కు దరఖాస్తు చేసుకోవాలి



**మహాముత్తారం, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న లబ్దిదారులు తమదరఖాస్తులను హెల్ప్ డెస్క్‌లో అందజేయాలని మహాముత్తారం ఎంపిడీఓ శ్రీనివాసరావు తెలిపారు. మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, లబ్దిదారులను తమ దరఖాస్తులను నేరుగా అందజేయాలన్నారు.

## ప్రభుత్వ రాయితీలను ప్రజలు వినియోగించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్



**భూపాలపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆస్తి పన్ను ఎల్ఆర్ఎస్ పై కనిపిస్తున్న రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకొని పన్నులను సకాలంలో చెల్లించాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఇచ్చినటువంటి ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులుపై 5 శాతం రాయితీ గూర్చి, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ 2020 యొక్క 25% రాయితీ గూర్చి ప్రజలలో విస్తృత ప్రచారణ జరిపి టాక్స్ వసూలు, ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా పన్నులు వసూలు100% అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్యలు రాకుండా నిరంతరంగా పర్యవేక్షించాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కు, పంపు ఆపరేటర్లకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ టి రమేష్ , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రజనీకర్, టెక్నికల్ ఆఫీసర్ బి మానస, టి పి బి ఓ దేవేందర్ రెడ్డి, కార్యాలయపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**చింతపల్లి, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పదేండ్ల కాలంలో లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని దోపిడీ చేసుకొని ఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్ లో పెట్టిపోయారన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడ్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా



ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న లక్ష్యంతో ప్రణాళికలతో 2025 – 26 బడ్జెట్ రూపొందించి ప్రజాపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హత కలిగిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. కళ్యాణాలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వద్య్య దేవేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీలు మాస మంజుల భాస్కర్, మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

- సర్వశిక్ష జిల్లా మానిటరింగ్ అధికారి లక్ష్మణ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్వ శిక్ష జిల్లా మానిటరింగ్ అధికారి కాగితపు లక్ష్మణ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదోన్నతి పొందిన బయాలజీ ఉపాధ్యాయుల రెండు రోజు శిక్షణ కార్యక్రమ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఆయా పాఠశాలల్లో తరగతి గదిలో అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జీవశాస్త్రపు ఉపాధ్యాయులు విద్యా సామర్థ్యాల ఆధారంగా బోధన చేసి విద్య ప్రమాణాల పెంచాలని, ఆశించిన ఫలితాలను రాబట్టాలని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్లు డాక్టర్ మార్క వీణా వాణి, కుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యా ప్రమాణాల ప్రకారం విద్యార్థులకు బోధన చేసి విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని, ఆసక్తిని వైఖరులను, శాస్త్రీయ దృక్పతాన్ని పెంపొందించాలని ప్రయోగాత్మక పద్ధతి, కృత్యాదార బోధనల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్రపు ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి , పాకాల శ్రీనివాస్ రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు ,బేరుగు సారంగపాణి, కొమ్మ జ్యోతి, లక్కం సరిత పి తిరుమల బత్తిని వెంకటేశ్వర్లు సామంతుల వీరన్న, వసుద ప్రియ, రాచర్ల భాస్కర్, వెంకటేశ్వర్లు, రవీందర్, జయరాజ్, రాజయ్య, సమ్మయ్య, దయానంద స్వామి, లక్ష్మణ్, ప్రణీత, శ్యామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన మిర్చిని కొనుగోలు చేసి..
# గిట్టుబాటు ధర కల్పించాలి



- వ్యవసాయ మార్కెట్ ఎదురుగా రాస్తారోకో నిర్వహించిన బహుజన మేధావి డాక్టర్ వివేక్

**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 04(నినాదం న్యూస్):** గత రాత్రి అకాల వర్ష కారణంగా మహబూబాబాద్ జిల్లాలో తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేయాలని.. వాటికి మద్దతు ధర కల్పించాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్ మార్కెట్ ఎదురుగా ఉన్న నేషనల్ హైవే రోడ్డు మీద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం వున్న ఒక్కటే లేకున్న ఒక్కటే అని,రైతులను ఏడిపించిన ప్రభుత్వాలు ఎక్కడ ఏనాడు కూడా ప్రభుత్వాలు నిలువలేదని గుర్తు చేశారు..జోరు వర్షంలో రైతుల మిర్చి బస్తాలు తడిసి ముద్దయితున్న తరుణంలో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్న కూడా,వాళ్ల బాధలు చూడకుండా,మార్కెట్లో కనీస వసతులు కల్పించని అధికారులు సిగ్గుతో తల దించుకునేలా వ్యవహరించడం పై మండిపడ్డారు..తడిసిన మిర్చి బస్తాలు కొనగోలు చేయకపోతే రైతులకి ఉరితాడు శరణ్యమని అక్కడ ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చెందారు...గత రెండు రోజుల నుండి మిర్చి బస్తాలు కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డాక్టర్ వివేక్ వీరుచుకుపడ్డారు... ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే మిర్చి రైతులకు గిట్టుబాటు ధర 26వేల రూపాయలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు మార్కెట్ యార్డులో మిర్చి బస్తాలు తడవకుండా తాడిపత్రి తదితర సౌకర్యాలు కల్పించాలని మార్కెట్ చైర్మన్ ని డిమాండ్ చేశారు.. మార్కెట్ చైర్మన్ సుధాకర్ వచ్చి మద్దతు ధర కల్పిస్తాం మిర్చి రైతులకు ప్రభుత్వం తప్పకుండా ఆదుకునే హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమణ చేశారు. శనివారం ఆదివారం సెలవు ఉన్నా సరే మిర్చి రైతులకు కాంటలు చేసి ఇంటికి పంపించాలని వివేక్ డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.విష్ణు నాయక్,డి ఎస్ ఫ్ ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్,భూక్యా శ్రీకాంత్, గుగులోత్ సూర్య ప్రకాష్,లంబాడ స్టూడెంట్ ఆర్గనైజషన్ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్,నాయకులు జవహర్ లాల్, మాలోతు రమేష్, శంకర్, చంద్రశేఖర్,వినయ్,రైతులు విజయ బాయి, రవి, శ్రీను రైతుల పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- డీఎల్‌పిఓ శంకర్‌నాయక్



**చింతపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల గ్రామ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డి ఎల్ పి ఓ శంకర్ నాయక్ ఆదేశించారు. మండలంలోని పోలేపల్లి రాంనగర్, మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రధానంగా ఆయన ఉదయం ఏడు గంటలకే గ్రామాల్లో ఆకస్మిక తనిఖీ చేసి పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రాన్ ధరించకుండా విధులు నిర్వహించరాదని తెలిపారు. అదేవిధంగా ట్రాక్టర్ ర్యాలీలో రెండు భాగాలు చేసి తడి ,పొడి చెత్త లను వేర్వేరుగా సేకరించాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం 6 గంటలకే విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి వసతికి ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కార్యదర్శి మురళీమోహన్ పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు
# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** దేశ ప్రజల దృష్టిని మళ్లించడానికి బిజెపి నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వనపర్తి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో మండిపడ్డారు. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలు నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో, యువత నిరుద్యోగ సమస్యతో, చిన్న వ్యాపారులు ఆర్థికమాధ్యం సమస్యలతో అల్లాడుతున్నారని వారు గుర్తు చేశారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన కేంద్రంలోని



ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చి దేశ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారని, ఏపీ సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీష్ కుమార్‌ల పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపి ముస్లిం సమాజానికి వెన్నుపోటు పొడిచారని, ముస్లిం సమాజం వారిని ఎప్పటికీ క్షమించదని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుతో నిర్ణయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ లతీఫ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మన్సూర్ అలీ, సయ్యద్ పాషా, ఖదీర్, అబ్దుల్, నబి, ఖాజా ఖండించిన వారిలో ఉన్నారు.

## వైద్యాధికారిని విధుల నుండి తొలగించాలి




**నర్సంపేట, ఏప్రిల్ 5(నినాదం):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడినట్టు వచ్చిన వార్త కథనాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి విధుల నుండి బహిష్కరించాలని బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. నర్సంపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువరాజు మాట్లాడారు. కొత్తగా ఆశలను రిక్రూట్ చేసుకోవాలంటే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశాల నియామకాలు చేపట్టాలన్నారు. సర్కిలర్ ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఈ అధికారి చేతివాటం తీసుకొని వరంగల్ జిల్లాలో సుమారు 20 మంది ఆశాలను ఎలా రిక్రూట్ చేశారని ప్రశ్నించారు. ఇన్చార్జి జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తిరిగి విధులను అప్పగించడం శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందని దీని వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఉన్న ఈ అధికారి ఆశా వర్కర్ల పైన గతంలో కూడా మానసిక ఒత్తిడికి గురిచేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన అనేక ఘటనలు ఉన్నాయని యువరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్,హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ,సారయ్య పాల్గొన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో
## సామూహిక శ్రీమంతాలు



**భూపాలపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోషణ మాసం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సుభాష్ కాలనీ అంగన్వాడి సెంటర్ 2 నందు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం, పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడబ్ల్యూఓ మల్లీశ్వరి, సూపర్వైజర్ రజితలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని, అలాగే గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని స్వీకరించి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ కాలనీ2 అంగన్వాడి సెంటర్ టీచర్ కే సుజాత, హెల్పర్ యశోదా దేవి, తల్లులు, పిల్లలు ఇతరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సఖి అవగాహన కార్యక్రమం




**ఎల్కతుర్తి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** మండలం వల్భాపూర్ గ్రామంలో వివో కమ్యూనిటీ హాల్ లో మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి , కేస్ వర్కర్ అనూష ,పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని అన్నారు సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తుందని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు న్యాయం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివో ఏ.రజిత ఎస్‌హెచ్‌జి గ్రూప్ లీడర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు ప్రభుత్వం కృషి



**నర్సంపేట, ఏప్రిల్ 4 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నదని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట మండలం రామారం, చిన్న గురిజాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలలో సంతోషం విల్లి విరుస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కత్తి. కిరణ్ గారు. గజ్జి. రాజు గారు. జీనుకల. కిరణ్. కమలాకర్. వెంకటేష్ పాల్గొన్నారు.

## రోడ్డుపై పారుతున్న మురుగునీరు

- కమిషనర్‌కు సామాజిక కార్యకర్త యాదయ్య విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** వనపర్తి పట్టణంలోని ఆరవ వార్డు పానగల్ రోడ్డు, ఫరీద్ రైస్ మిల్ దగ్గర రోడ్డు కిరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు అంత రోడ్డుపై పారుతున్నదని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య అన్నారు. కల్లు దుకాణం వెనుక రోడ్డులో మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో కాలనీవాసులు మురుగునీటిపై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆయన అన్నారు. కనీసం రోడ్డుకు ఒకపక్కనైన డ్రైనేజీ నిర్మాణం చేపడితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ రోడ్డుపై చెత్తా,చెదారం ఎక్కడపడితే అక్కడ ఉందని, మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను తొలగించాలని ఆయన కోరారు. మురుగునీరు రోడ్డుపై పారకుండా ఒకవైపు నుండే వెళ్లే విధంగా చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఈ రోడ్డుపై డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టి కాలనీకి సిబ్బందిని పంపించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ను గౌనికాడి యాదయ్య విజ్ఞప్తి చేశారు.

## వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయం



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్04(నినాదం న్యూస్):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కారా?న పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన వాటర్ క్యాంప్ ను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ వేసవి కాలంలో వివిధ పనుల కోసం రోడ్ల మీదికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన, చల్లని తాగునీరు అందిస్తూ సమాజసేవ చేస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ను ఎమ్మెల్యే అభినందించారు. మానవ సేవే మాధవ సేవ అని, అన్ని మతాల కన్నా మానవత్వం గొప్పదని, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు ఎమ్మెల్యే. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లాగా ఇతర సంస్థలు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అడిగిన వెంటనే వాటర్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలో ఎటివంటి సేవాకార్యక్రమాలకైనా సహాయం చేయడానికి సిద్దంగా ఉన్నామని ముందుకు వచ్చిన వాసవి క్లబ్ ఇంటర్నేషల్ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకుల్ల రామకృష్ణ, సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఆగిరి వెంకటేశ్, ఐఇసి ఆఫీసర్స్ డిప్పల ఆశోక్, మాశెట్టి ఉపేందర్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి

- బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** ఉద్యోగాలపై పూర్తిగా ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషించి ముందడుగు వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఏంటిక లింగం ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్ తయారీ ప్లాంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే బదులు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని అన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలను పరిశ్రమలు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,సూర్యనారాయణ, ఆంజనేయులు,సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి,మల్లేష్, యాదగిరి,జయపాల్ రెడ్డి,శేఖర్,కంది రాము, సిజిఅర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.


## ఘనంగా జై బాపు, జై భీమ్, జై సంవిదాన్

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డివిజన్,మండల స్థాయి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇటీవల బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ వారసత్వాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం చాలా బాధాకరం అన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో 26 జనవరి 2026 వరకు సంవత్సరం పాటు జిల్లా,డివిజన్, మండల,గ్రామ స్థాయిలలో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, ,కృష్ణ గౌడ్, రషీద్, ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ , స్వాతి, నరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమలరెడ్డి, జనార్ధన్, కౌసల్య, చంద్రకళ, సాయి, ప్రవీణ్,అనిత మరియు డివిజన్, మండల,బూత్ స్థాయి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ 74వ వసంత నవరాత్రోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని టెంపుల్ అల్వాల్‌లో వెలసిన శ్రీ సీతారామ నామ కీర్తన సంగం ఆధ్వర్యంలో 74వ సీతారామ వసంత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. హరిదాసు మండపం వద్ద శుక్రవారం మహిళలు కుంకుమార్చన లో పాల్గొన్నారు. ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగ0 అధ్యక్షులు కందుకట్ల సుదర్శన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పరంకుశం మాధవ్ తెలిపారు.

## నూతన బస్టాండ్ ప్రారంభం



**అల్వాల్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** బొల్లారం వాటర్ ట్యాంక్ వద్ద మెరుపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన బస్టాండ్ ను ప్రారంభించిన హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి ఏసిపి శంకర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు నుండి కరీంనగర్ కు వెళ్లే రాజీవ్ రహదారి లో నిత్యం ప్రజలు ప్రయాణం రోడ్డు రద్దీ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనుకూలంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్సు షెల్టర్ను నిర్మించడం శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో మెరుపు ఫౌండేషన్ నిర్వాహకలు రఘు, వైష్ణవి, కిరణ్, ట్రాఫిక్ పోలీస్ సిఐ ఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా..

# రాజీవ్ యువ వికాస పథకం

- సెలవు దినాల్లో కూడ ప్రజాపాలన సేవా కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ల టెలీ కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్04(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్టంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించడమైనదని, సెలవు దినాలలో కూడా ప్రజాపాలన కేంద్రాలు పనిచేస్తాయని, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చుని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్లతో జరిగిన టెలికాన్ఫరెన్సులో అదనపు కలెక్టరు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎక్కువ మంది



నిరుద్యోగులు ఉపయోగించుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 14 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ప్రజాపాలన కేంద్రాల వద్ద అన్ లైన్ లోనే కాకుండా ఆఫ్ లైన్ లో కూడా ధరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. సెలవు దినాలలో కూడా ఈ కేంద్రాలు పని చేస్తాయని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఆఫ్ లైన్ లో స్వీకరించిన ధరఖాస్తులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి జాగ్రత్తగా భద్రపరచాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలలో మైనారిటీ ధరఖాస్తులు ఏమి రానందున, మైనారిటీ వర్గాలలో ఎక్కువ మందికి ఈ పథకం ద్వారా లబ్దిచేకూరాలని మైనార్టీ వర్గ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మతపెద్దలతో మసీదులలో, చర్చిలలోఈ పథకం గురించి ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయ స్థాయిలలో ప్రచారం చేసి అధిక సంఖ్యలో ధరఖాస్తులు చేసుకునేల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. 25 శాతం సింగిల్ ఉమెన్, వితంతు లకు, 5 శాతం దివ్యాంగులకు కూడాఈ పథకంలో కల్పించవలసి ఉన్నందున వారు కూడా ధరఖాస్తు చేసుకునేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని అదనపు కలెక్టరు ఆదేశించారు.

## ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి





- ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయంపై అవగాహన
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ విష్ణు దేవ్ వర్మ

**చేవెళ్ల, ఏప్రిల్04( నినాదం న్యూస్):** ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయం పై దృష్టి పెట్టాలిని సేంద్రియ వ్యవసాయం ప్రజల ఆరోగ్యాని కాపాడుతుందిఅని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రం లోని బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సేంద్రియ వ్యవసాయం అవగాహనా కల్పించడానికి సేంద్రియ రైతు సమ్మేళన కార్యక్రమని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిధులుగా పాల్గొన్నరు. అక్కడ ఏర్పాటు చెసిన వ్యవసాయ స్టాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయన్ని అనుసరించడం లో ప్రకృతి సంరక్షించబడంతో పాటు ప్రజల ఆరోగ్యంమెరుగుపడుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయం పై ద్రుష్టి సారించాలిన్నారు.ప్రకృతి ఆధారిత సేంద్రియ వ్యవసాయని రైతులకు విస్తృతంగా అవగాహనా కల్పిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, సతీష్ రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా శేరిలింగంపల్లి

- పిఏసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతామని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కనిపిస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో ఆరవై లక్షల డెబ్బై వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 41 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జిన్నారం /పటాన్‌చెరు, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు మంజూరైన 41 లక్షల 21 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు నర్సింలు, సంజీవ్ రెడ్డి, జగన్, అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్04(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం రామంతపూర్ ఇందిరా నగర్ లో 85 లక్ష రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, బోరు బావులు తవ్వించడం వంటి పనులను త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, బొగ్గుల సురేష్, తమ్మయ్య రమేష్, నటరాజ్. చిన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఇంద్ర గౌడ్, వరలక్ష్మి, జ్యోతి, బస్తి వాసులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను సహించేది లేదు

- కాప్రా తహసీల్దార్ సుచరిత



**జవహర్‌నగర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** సర్కారు భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్న కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అక్రమ కట్టడాలు చేస్తే సహించేది లేదని కాప్రా తాసిల్దారు సుచరిత హెచ్చరించారు. కాప్రా తాసిల్దార్ సుచరిత ఆదేశాల మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను శుక్రవారం రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ అమాయక పేదలను ఆసరాగా చేసుకొని అక్రమ లేఅవుట్లు వేస్తూ అమ్ముతున్న వారిపై రెవెన్యూ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రవి, కాశిరాం, సాయి పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులను కాపాడాలి

- ఐఎఫ్‌టీయూ సహాయ కార్యదర్శి శివబాబు




**జవహర్‌నగర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కార్పొరేట్ కంపెనీలకు అడవులను సంపదను కట్టబట్టే ప్రయత్నాలు మానుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి శివ బాబు డిమాండ్ చేశారు. అటవీ ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి ఆపరేషన్ కాగార్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనులపై హత్యాకాండము మోపుతూ వందలాది మందిని పొట్టన పెట్టడం దుర్మార్గమని వెంటనే ఆపరేషన్ కాగార్ ను విరమించుకోవాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. శివబాబు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారును నిలిపేయాలని కోరుతూ ఈ నెల 8న ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి శివ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ బాబు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు అడవులను సంపదను కట్టబట్టే ప్రయత్నాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాడుతున్న అడవి బిడ్డలను రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈనెల 8న ఇందిరా పార్క్ వద్ద సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ఐఎఫ్టియు పూర్తి మద్దతు తెలుపుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, రాములు, యాదయ్య ,రేణుక, వెంకటయ్య ,మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పుడు రిజిస్ట్రేషన్‌పై చర్య తీసుకోవాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లో గతంలో సబ్ రిజిస్టర్ గా పనిచేసిన అధికారి అనాలోచిత విధానాలకు అవినీతి, మోసపూరిత డాక్యుమెంట్స్ వెలుపడ్డాయని వచ్చిన ఆరోపణలపై నిర్ధారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ బృందం శుక్రవారం కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టార్ కు ఫిర్యాదు చేశారు. కుత్బుల్లాపూర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అవినీతి, మోసాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. డాక్యుమెంట్ నెంబర్ 4062/2023, "అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ విత్ పొజీషన్" అనే పత్రం అనుమానాస్పదంగా ఉన్నదని, దీనిలో ఆధార్, పాన్ కార్డులు తప్పుగా మార్చబడినట్లు గుర్తించామని ఫిర్యాదుదారులు సబ్ రిజిస్టర్ దృష్టికి తెచ్చారు. ఈ డాక్యుమెంట్ భగ్యలక్ష్మీ కాలనీ, ప్లాట్ నంబర్ 215 కు సంబంధించిన 300 చదరపు గజాల స్థలానికి సంబంధించినదన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కుటుంబ బంధువులు ఈ మోసంలో భాగమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పని చేసిన సబ్-రిజిస్ట్రార్ జ్యోతి పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ డాక్యుమెంట్‌ను పరిశీలించి రద్దు చేయాలని, క్రిమినల్ కేసు నమోదు చేసి పూర్తి విచారణ జరపాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్, రవి, అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, చందు తదితరులు ఈ ఫిర్యాదులో పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..



- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

**అల్వాల్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కాలనీలలో మౌలిక వసతులకు కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ గురువారం భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలనీలలో వీధులలో వర్షపునీలు నది ప్రవాహాన్ని తలపించాయి అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చిన్న రాయుడు చెరువు ఆనందరావు నగర్ కాలనీలలో పర్యటించి కాలనీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చిన్నపాటి వర్షానికి కాలనీలలో నీరు చేరుతుందని గుర్రపు డెక్క తో నిండి దోమలు విజృంభిస్తున్నాయని చెరువులో నీరు సక్రమంగా బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కాలనీ వాసులు కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డికి విన్నవించారు . కార్పొరేటర్ అధికారులకు చెరువులో గుర్రపు డెక్కన్ తీసివేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు హరిబాబు, లారెన్స్, శ్రీనివాసు రావు, నాయకులు యాదగిరి గౌడ్, చరణ్ గిరి, ప్రేమ్ ,కుమార్ ,సాజిద్ ,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా నూతాల శ్రీనివాస్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** హుజురాబాద్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన నూతల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజురాబాద్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ లో క్రితం సంవత్సరం బార్ అసోసియేషన్ వారి కాలము పూర్తి కావడంతో వారు ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వనందున తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వారు, నల్ల భూమిరెడ్డి, కంకణాల అమరేందర్ రెడ్డి, సికె. జేమ్స్ నక్క సత్యనారాయణ అడ్వకేట్స్ తో ఒక అడ్ హాక్ కమిటీ వేసి ఎలక్షన్ నిర్వహణకు ఆదేశించారు,ఇట్టి ఎలక్షన్ ప్రక్రియలో ప్రెసిడెంట్ పోస్టుకు యతిపతి అరుణ్ కుమార్ బండి కళాధర్ నామినేషన్ దాఖలు చేసి పోటీలో ఉన్నారు. జనరల్ సెక్రెటరీ పోస్ట్ కు బండి రమేష్, ఎర్రోళ్ల రమేష్, కామని సమ్మయ్య దాఖలు చేసి పోటీలో ఉన్నారు,కాగా వైస్ ప్రెసిడెంట్ గా నూతల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ పదవికి పి. రాజేష్, లైబ్రరీ సెక్రటరీ గా సిహెచ్. భాను కిరణ్, ట్రెజరరీ గా బి. కుమారస్వామి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గా ఇరుమండ్ల జయపాల్, సీనియర్ ఈసీ మెంబర్ గా బండి రవీందర్, జూనియర్ ఈసి మెంబర్ గా టి. రవి, లేడీ ఈసీ మెంబర్ గా సి. శిరీషను హుజురాబాద్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### -ఏర్పాట్లను పరిశీలించిన దేవాదాయ సహాయ కమిషనర్ సుప్రియ



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను దేవాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ శుక్రవారం పరిశీలించారు. ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 6న జరగనున్న సీతారాముల కళ్యాణం ఏర్పాట్లను దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ పరిశీలించారు. దేవాలయంలో భక్తుల కోసం వేసిన చలువ పందిళ్లు, కళ్యాణం జరిపించు స్థలం, కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తుల కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలు, కోనేరు వద్ద భక్తుల స్థానాల ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అనంతరం గర్భగుడిలోని సీతారామచంద్రస్వామిని దర్శించుకోగా ఆలయ సభ్యులు ఆమెను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుప్రియ మాట్లాడుతూ సీతారామచంద్ర స్వాముల బ్రహ్మోత్సవాలు ఈనెల 4 నుండి 16 వరకు జరగనున్నాయని దీనిలో ప్రధానంగా సీతారాముల కళ్యాణం, పెద్ద రథోత్సవం, చిన్న రథం, శ్రీ పుష్పయాగం కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## రాజ్యాంగంపై బిజెపి టిఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టండి

- రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- ప్రజల్లో చైతన్యం తేవడానికే పరిరక్షణ పాదయాత్ర
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగాన్ని పార్లమెంటు సాక్షిగా అవమాన పరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బిజెపి పార్టీ నుండి పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ ఆదేశాలతో మున్సిపల్ పరిధిలోని ఒకటి, రెండవ వార్డు ధర్మారంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చేసినట్లు ఆయన తెలిపారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఇల్లంతకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోటి మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న మారేపల్లి బిక్షపతి పొనగంటి మల్లయ్య తో పాటు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత సత్యం ఎండి సలీం పోతుల శ్రీనివాస్ ఎండి సంజు పాతకాల అనిల్ పంజాల అజయ్ దొడ్డే నవీన్ రాజకుమార్ మైస మహేందర్ మేడి మహేందర్ విజయ్ మారేపల్లి ఆంజనేయులు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ




**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా క్షయ నియంత్రణ సంస్థ, జమ్మికుంట టిబి యూనిట్ ఆధ్వర్యంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో టిబి మందులు వాడుతున్న వారికి శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ఆరోగ్య ఉపకేంద్రం 1 లో నిక్షయ్ పోషణ యోజన పథకం లో భాగంగా వారికి ఈనెల న్యూట్రిషన్ కిట్ నిత్యవసర సరుకులు డాక్టర్ మొలుగు చందన అందజేయడం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ వారికి పోషకాహారం నిమిత్తం నెలకు రూ 1000 అందించడం జరుగుతుందని అలాగే వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి టిబి మందులు పూర్తిగా 6 నెలల కోర్సు వాడితే టిబి వ్యాది పూర్తిగా నయం అవుతుందని టిబి వ్యాధి పట్ల ఎవరు అజాగ్రత్తగా ఉండరాదని అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం అందించే ఉచిత మందులతో పాటు నెలకు రూ 1000, న్యూట్రిషన్ కిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొలుగు చందన,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ రత్న కుమారి, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ, మంజుల, సాజిదా,రజిత, రాదా, నరేందర్ ఎస్టీవో తిరుపతి మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంకు సేవలు అభినందనీయం

- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి
- మృతుడి కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) :** గాయత్రి బ్యాంక్ ఖాతా దారుడైన పైడిపల్లి సురేష్ ప్రమాదవశాత్తు మరణించగా ప్రమాద బీమా సౌకర్యం ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట సిఐ రవి చేతుల మీదుగా అందజేశారు. గాయత్రి బ్యాంక్ ఖాతా దారుడైన పైడిపల్లి సురేష్ ప్రమాదవశాత్తు మరణించగా గాయత్రీ కో-ఆపరేటివ్ బ్యాంకులో సేవింగ్ ఖాతా పై ప్రమాద బీమా సౌకర్యం ఉండడంవల్ల మృతుని కుటుంబ సభ్యుడైన పైడిపల్లి సమ్మయ్య కు లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట సీఐ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ మధ్యతరగతి ఉద్యోగ వ్యాపారులకు గాయత్రి బ్యాంక్ రుణాలు ఇవ్వడం జరుగుతుందని, నామమాత్రపు చార్జీలతో ప్రమాద బీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి

- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** స్థానిక జెడ్పి కార్యాలయంలోని సుడా ఆఫీసులో సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జేఏసీ నాయకులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసేది ప్రభుత్వ ఉద్యోగులు.. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే.ఏ ప్రభుత్వం వచ్చినా ప్రభుత్వ ఉద్యోగులపై సవితి తల్లి ప్రేమనే కనబరుస్తున్నాయి. ప్రతి రాజకీయ పార్టీ మా ఉద్యోగులను వారి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయి తప్ప మా సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం రోజున సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని వారి చాంబర్లో ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ జేఏసీ నాయకులు వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మస్తే మా బ్రతుకులు బాగుపడతాయి అనుకున్నాం కానీ ఇలా బజారులో పడతాయని ఎన్నడూ కలలో కూడా ఊహించలేదు మాకు రావలసిన జీతభత్యాలు, పెన్షనర్ బెనిఫిట్స్, పెండింగ్ బిల్లులు, ఎంప్లాయిస్ హెల్త్ కార్డు గురించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితిలో వస్తాయని ఊహించలేదు, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం గురించి ఆలోచించాలి మేము కూడా ప్రజల్లో భాగస్వాములు అని గుర్తించాలి ప్రజలను ప్రజా ప్రతినిధులను కడుపులో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునేది మా ప్రభుత్వ ఉద్యోగులే. తుపాకులకు భయపడే రోజులు పోయి తుమ్మితే భయపడే రోజులు వచ్చినప్పుడు. తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనా కష్టకాలంలో ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడింది మా ప్రభుత్వ ఉద్యోగులే విష జ్వరాలు ప్రబలినప్పుడు ప్రజలను ప్రజాప్రతినిధులను కాపాడేది మా ఉద్యోగులే... ప్రజల మాన ప్రాణాలను ఆస్తులను కాపాడేది మా ఉద్యోగస్తులే. ప్రజలకు విద్యాబుద్ధులు చెప్పేది మా ఉద్యోగులే. రాత్రనకా పగలనకా ఎండనక వాననక పీకటింగులు చేస్తూ బందోబస్తులు చేస్తూ ప్రజల ఆస్తులను మన ప్రాణాలను కాపాడేది మా పోలీసు ఉద్యోగస్తులే మాకు న్యాయబద్ధంగా రావలసిన జీవిత బత్యాలు ,పెండింగ్ బిల్లులు ,ఐదు డిఏలు, పిఆర్సి, హెల్త్ కార్డు, మా జీతాలు ఈ కుబేర్ ద్వారా కాకుండా జిల్లా ట్రెజరీ ల ద్వారా ఇప్పించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ గారం శ్రీనివాస్ రెడ్డి జేఏసి కన్వీనర్ టీజీవల జిల్లా సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ కిరణ్ కుమార్ రామస్వామి రాజేష్ భరద్వాజ్ సుమంత్ రావు శంకర్ శారద సునీత తిరుపతి గంప చంద్రశేఖర్ కరుణాకర్ రెడ్డి మర్రి జయపాల్ రెడ్డి వెలిచాల వెంకటస్వామి ఎల్ కనకయ్య జి శ్రీనివాస్ కుమార్ ప్రేమ్ సాగర్ హర్ ప్రీత్ కౌర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మంథని (నినాదం న్యూస్):** ఇటీవల అకాల మరణం చెందిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు అరిశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు శుక్రవారం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అరిశనపెల్లి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవడానికి నగదు సేకరించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సంతాప సభకు హాజరైన స్నేహితులు మాట్లాడుతూ... అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా మిత్రు నితో గడిపిన క్షణాలు, మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఢిల్లీ (ఆర్కెస్ట్రా కళాకారుల బృందం) వారి ఆత్మీయ అభిమానంతో చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే రాష్ట్రీయ పాదయాత్ర
- ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు పెద్ది కుమార్, ఉద్యమ నేత అన్నం ప్రవీణ్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** ఏఐసీసీ పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాలతో ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర శుక్రవారం చేపట్టినట్లు మండలాధ్యక్షుడు పెద్ద కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు రోజులుగా పాదయాత్ర చేపట్టినామని అందులో భాగంగా శుక్రవారం పాతర్లపల్లి, సిరిసేడు, మర్రివానిపల్లి, బోగంపాడు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. బీజేపీ పార్టీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తు, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తోందని నాయకులు అన్నారు. బీజేపీ ఆలోచన విధానం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి రాజ్యాంగాన్ని కాపాడేందుకు, బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక కుట్రలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు.గ్రామ గ్రామాన రాష్ట్రీయ రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర క్షేత్ర స్థాయిలో విస్తృతంగా జరుగుతోందన్నారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేస్తున్నారని తెలిపారు.బీజేపీ పదేళ్లుగా రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ, దేశ స్వాతంత్ర్య సాధకులు జాతి పిత గాంధీజీ గారిని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారిని నిత్యం అవమాన పరుస్తున్నారని మండిపడ్డారు.దేశ ప్రజలు సమైక్యతా భావంతో ఉండాలన్న గాంధీజీ ఆశయాలను, రాజ్యాంగాన్ని అందించి స్వేచ్ఛ ఇచ్చిన మహనీయుడు అంబేద్కర్ గారి స్ఫూర్తిని ప్రజలు కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో:- మండల అధ్యక్షులు పెద్ది కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, మాజీ ఎంపీటీసీ ఎక్కటి సంజీవ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అన్నం ప్రవీణ్, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివ, ఉపాధ్యక్షులు గైకోటి రాజు, వలసని సుమన్,కొడం రజిత, గొడుగు మానస,వంగ రామకృష్ణ, బుర్ర రమేష్, గూడెపు ఓదేలు, కారింగుల రాజేందర్, బైరెడ్డి కొండాల్ రెడ్డి, భోగం సాయి, మర్రి వీరారెడ్డి, జిల్లెల సందీప్ రెడ్డి, వెంకటేష్, కోడం శ్రీనివాస్, అబ్బిడి మహిపాల్ రెడ్డి, భోగం చిరంజీవి, సతీష్,కురిమిండ్ల చిరంజీవి, రాజు, రాజారెడ్డి, భూమిరెడ్డి, రాజేశ్వరరెడ్డి, జలేందర్ రెడ్డి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కృపాకర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 4. (నినాదం న్యూస్):** దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఓ కార్యక్రమంలో వ్యక్తం చేసిన అభిప్రాయాల కనుగుణంగా జాతీయ స్థాయిలో త్వరలో హైదరాబాద్ లో రైతు సంఘాల నేతలు,మేధావులతో సదస్సు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు శుక్రవారం ఇక్కడ సమాఖ్య కార్యాలయంలో వెల్లడించారు. పారిశ్రామీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులకు చిన్న చూపు చూడడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు, రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంపన్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండిపోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతూ చర్చలు జరుగుతున్నాయని ఇది శుభ పరిణామమని పోలాడి రామారావు పేర్కొన్నారు. జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధనకు దీర్ఘ కాలిక ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు.తాము చేపట్ట బోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించబోతుందని ఇది రైతన్నలు, రైతు కూలీలు అభ్యున్నతి కి నవ శకానికి నాంది పలికుతుందని రామారావు విశ్వాసం వ్యక్తం చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణ

## పాదయాత్రకు విశేష ఆదరణ

- మూడు రోజులలో 14 డివిజన్లలో పాదయాత్ర
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఉదయం గ్రామాలలో సాయంత్రం డివిజన్లలో పాదయాత్ర కొనసాగుతుందని 3,22,24,25 డివిజన్లలో కొనసాగి సుభాష్ నగర్ బుద్ధ విగ్రహం వద్ద ముగుస్తుందని తెలిపారు.గాంధీ మహాత్ముడు వంద సంవత్సరాల క్రితం జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన విషయం ఈ తరానికి తెలుపుకుంటూ అదే విధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించుకుంటూ బిజెపి నాయకులు అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజలలోకి వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,స్థానిక డివిజన్ల భాద్యులు గంట కళ్యాణి శ్రీనివాస్,దండి రవీందర్,జిడి రమేష్,కల్వల రామచంద్రం,కుర్రపోచయ్య,కీర్తి కుమార్,ముల్కల కవిత,యనమల మంజుల, మెండి చంద్రశేకర్, కర్ర రాజాశకర్,ముక్క భాస్కర్, మోసర్ల రాంరెడ్డి, ఇరుముల్లా మల్లేశం, గుడిపాటి రమణ రెడ్డి, రాజకుమార్, రోళ్ల సతీష్ పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి ఎదుర్కోలు మహోత్సవం



**కరీంనగర్, ఏప్రిల్4(నినాదం న్యూస్):** శ్రీరాముడు ధర్మానికి ప్రతీకని, చక్కటి పరిపాలనకు నాంది అని స్వామి మరియ స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన గాని, చూసినా గాని, విన్నా గానీ, ప్రచారం చేసినా గాని అన్ని రంగాలలో విజయం సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక క్రిస్టియన్ కాలనీలోని వారి స్వగృహంలో సప్తగిరి కాలనీలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల పురస్కరించుకొని నిర్వహింపబడుతున్న వసంతోత్సవాలలో భాగంగా నేడు వారి ఆధ్వర్యంలో వారి స్వగృహన వారి పరివారంతో కలిసి ఏర్పాటు చేసినటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థమై శ్రీరాముడు ఉద్భవించాడని మరియు ప్రజల రక్షణకై ఎల్లప్పుడూ ఉంటాడని స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన వారికి సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని చాలా చక్కగా, ఘనంగా, శోభయమానంగా వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు.శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఒక్కరూ రామ నామాన్ని జపించాలని ధర్మాన్ని పాటించి అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బంధువులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.


## కొత్తపెల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** కొత్తపెల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనందం మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు , అమ్మ ఆదర్శం పాఠశాల చైర్మన్ రమాదేవి , విద్యాంజలి మెంబర్ ఫక్రుద్దీన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వచ్చినటువంటి అతిథులకు సత్కరించడం జరిగింది. పాఠశాల హెచ్ఎం శ్రీలత అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్



**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** పొన్నం ప్రభాకర్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, శుక్రవారం రోజున కమాన్ పూర్ గ్రామంలో లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ అనేది నీరు పేదలకు వరం లాంటిదని,ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# పాము కాటు ప్రాణాంతకమే

- వేసవిలో అప్రమత్తం అవసరం
- ముందస్తు జాగ్రత్త పడటం నయం
- నాటువైద్యం ప్రమాదకరమే





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** వేసవి ఎండలు మండుతున్నాయి. వేడిమిని భరించలేక పాములు బయటకు వస్తాయి. జాగ్రత్తగా ఉండకపోతే పాముకాటుకు గురి కాక తప్పదు. పాము కాటుకు గురైన వారిలో ఎక్కువ మంది రైతులుంటారు. వ్యవసాయ చేసే రైతులు, కూలీలు రాత్రింబవళ్లు పంట పొలాల్లో పని చేసేవారికి పాముకాటు ప్రాణాంతక సమస్యగా మారుతుంది. పాముకాటు ప్రాణానికి అత్యంత చేటు అని నిపుణులు తెలియజేస్తున్నారు. దేశంలో 200కు పైగా పాము జాతులు ఉన్నప్పటికీ వీటిలో పది జాతులకు చెందిన 52 మాత్రమే విషపూరితమైనవని చెబుతున్నారు. ప్రస్తుత సీజన్లో పాములు ఎక్కువగా సంతానోత్పత్తి చెందుతాయని పశువైద్యులు చెబుతున్నారు. వానాకాలంలో గుడ్లను పొదుగుతాయి. మన గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో నాగుపాము, తాచుపాము, రక్తపింజర, తదితర పాములు ఎక్కువగా ఉండగా వీటి కాటుకు ఎక్కువమంది చనిపోతారు. కట్లపాము కాటు వేస్తే విషం మనిషి నాడీ మండలం పై ప్రభావం చూపుతుంది. రక్తపింజర కుడితే గుండె, రక్త ప్రసరణపై ప్రభావం చూపుతుంది.

**పాము కాటు ఎప్పుడు వేస్తుంది..!**

చల్లటి ప్రదేశాలలో అంటే పొలాలు, కాలువలు, వాగులు, పశువుల పాకలు, గుబురుగా ఉండే చెట్ల పొదల్లో గడ్డివాములు, పాడుబడిన ఇండ్లలోను, రాళ్ల గుట్టల్లో, పేర్చి ఉన్న కట్టెలలో స్థిరనివాసం ఏర్పరచుకుంటాయి. ఆహారం కోసం అవి రాత్రి సమయాల్లో బయటకు వచ్చి ఎలుకలు, బల్లులు, తొండలు, పక్షులను తింటాయి. ఇలాంటి ప్రాణులు ఎక్కడ ఎక్కువగా వస్తాయో పాములు కూడా అక్కడ తిష్టవేస్తాయి. పాములకు చెవులు ఉన్నప్పటికీ భూమి పైన ఉండే ప్రకంపనల ద్వారా శబ్దాలను గ్రహిస్తాయి. అతి స్వల్పమైన వేడి కూడా పసిగడతాయి. అందుకనే వేడి రక్తం ప్రవహించే జంతువులు మనుషులు సమీపిస్తే పాము వెంటనే గుర్తిస్తుంది. కదులుతున్న ప్రాణులను గుర్తించి కాటు వేస్తాయి. పాములు చాలావరకు విషపూరితమైనవి కావు. ప్రాణ భయం కలిగినప్పుడు, ఏకాంతానికి భంగం వాటిల్లినప్పుడు, ఎవరైనా తొక్కినప్పుడు, శరీరంలో విషం ఎక్కువైనప్పుడు, తాను ఆహారంగా తీసుకోవలిసిన ప్రాణిని వేటాడేటప్పుడు మాత్రమే పాముకాటు వేస్తుంది.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..!**

పాముకాటు తప్పించుకునేందుకు రాత్రి సమయంలో పొలాల్లో తిరిగే వాళ్ళు అక్కడ నిద్రించే వారు తమతో పాటు లాంతర్ ఉంచుకోవాలి. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసుకోవాలి. పెట్రోల్, కిరోసిన్, వెల్లుల్లి, ఇంగువ వాసనను పాములు భరించవు. పాములు అధికంగా ఉన్న చోట సమయానుకూలంగా వీటిని ఉపయోగించుకోవాలి. రాత్రివేళ పొలాల్లో నిత్యం తిరిగే రైతులు, కూలీలు మోకాళ్ల వరకు రబ్బరు బూట్లను ధరించడం మంచిది. గడ్డిలో పని చేసేవారు చేతికి రబ్బరు తొడుగులు వేసుకోవాలి. పాము కాటు వేసిన శరీర భాగాన్ని యాంటీసెప్టిక్ లోషన్తో శుభ్రం చేయాలి. సాధ్యమైనంతవరకు ఆ భాగాన్ని కదిలించకుండా పాము కాటు వేసినచోట కదలించవద్దని వైద్యులు చెబుతున్నారు. కాటు వేసిన భాగం నుంచి నోటితో విషయాన్ని పీల్చకూడదు. ఆ ప్రాంత కణజాలాన్ని కత్తితో కోవడం కూడా కొంతమంది చేస్తుంటారని ఇలాంటివి మంచిది కాదని కేవలం వైద్యుని పర్యవేక్షణలో చికిత్స చేయించుకోవాలని సూచిస్తున్నారు. పాముకాటుకు గురైన వారిని వెంటనే వైద్యుని వద్దకు తీసుకు వెళితే కాటు గుర్తులను బట్టి విషసర్పమో కాదో 'యాంటీ స్నేక్ వీనం' ఇంజక్షన్ ఇస్తారు. నాటు చికిత్స అంత మంచిది కాదని వైద్యులు అంటున్నారు. ఏది ఏమైనా వేసవి కాలంలో గ్రామీణ, అటవీ ప్రాంతాల ప్రజలు పాముకాటు బారిన పడకుండా జాగ్రత్తలు పాటించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో పాముకాటు మందు అందుబాటులో ఉంది..!

**– డాక్టర్ మధుసూధన్ డీఎంహెచ్ఓ జయశంకర్ భూపాలపల్లి**



అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పాముకాటు మందు అందుబాటులో ఉంది. పాము కాటుకు గురైన వారికి వైద్యులు 'యాంటీస్నేక్ వీనం' ఇంజక్షన్ ఇస్తారు. అయితే ఈ మందు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ మందును వైద్య ఆరోగ్యశాఖ తప్పనిసరిగా అందుబాటులో ఉంచింది. పాముకాటుకు గురైన వారు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య చికిత్స చేయించుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చు.

నినాదం అవని 10

## అతి మధురం చూర్ణంతో
# ఇంటి చిట్కాలు

### ఏయే అనారోగ్య సమస్యలకు ఎలా ఉపయోగించాలంటే..?



మన చుట్టూ ప్రకృతిలో ఎన్నో రకాల మొక్కలు, వృక్షాలు ఉన్నాయి. ఇవి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కానీ మనకు చాలా మొక్కలు లేదా చెట్ల గురించి తెలియదు. అలాంటి చెట్లలో అతి మధురం కూడా ఒకటి. దీని బెరడు ఎంతో రుచిగా ఉంటుంది. దీని వేర్లను కూడా ఔషధంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదంలో తీయని రుచి కలిగిన మూలిక ఏది.. అని అడిగితే అతి మధురం అని మనకు ఠక్కున గుర్తుకు వస్తుంది. ఇది అనేక ఔషధ విలువలను కలిగి ఉంటుంది. అనేక వ్యాధులను నయం చేసేందుకు అతి మధురం చూర్ణాన్ని ఉపయోగిస్తారు. దీన్ని అతి మధురం బెరడు, వేర్ల నుంచి తయారు చేస్తారు. అతి మధురాన్ని లిక్కరైస్ అని ఇంగ్లిష్లో పిలుస్తారు. దీన్నే యష్టి మధు, మధూక పేర్లతోనూ పిలుస్తారు. తియ్యగా ఉంటుంది కనుకనే ఈ మూలికను అలా పిలుస్తారు.

**అల్సర్లు తగ్గేందుకు..**

అతి మధురాన్ని హిందీలో ములేటిగా పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం గ్లయిసిరైజా గ్లాబ్రా. ఈ మొక్కలో గ్లయిసిరైజిక్ ఆమ్లం, గ్లూకోజ్, సుక్రోజ్, యాస్పిరాజిన్, ఈస్ట్రోజెన్, స్టిరాయిడ్, సుగంధిత తైలం తదితర సమ్మేళనాలు, గుణాలు ఉంటాయి. పంజాబ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు అతి మధురంతో ఒక ప్రయోగం చేశారు. అతి మధురం చూర్ణం, గుమ్మడి, గులాబీ పువ్వులు, సోంపు గింజలతో ఒక ఔషధాన్ని తయారు చేసి దానిని ఎలుకలపై ప్రయోగించారు. ఈ ఔషధం జీర్ణాశయంలోని పుండ్లను నయం చేయడమే కాక, ఇతర ఆధునిక ఔషధాలతో కలిపి వాడినప్పుడు అల్సర్లు మానే ప్రక్రియ వేగవంతం అయినట్లు గుర్తించారు. అందువల్ల అల్సర్ సమస్య ఉన్నవారికి అతి మధురం ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు.

**శక్తి, ఉత్సాహం లభిస్తాయి..**

అతి మధురం చూర్ణంలో కాస్త వస చూర్ణం కలిపి దీన్ని పూటకు పావు టీస్పూన్ చొప్పున మూడు పూటలా తగినంత తేనెతో కలిపి తీసుకుంటే ఎలాంటి దగ్గు నుంచి అయినా సరే ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాసనాళాలు క్లియర్గా మారుతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. అతి మధురం, అశ్వగంధ, శొంఠి పొడులను సమానంగా కలిపి అర స్పూన్ నుంచి ఒక టీస్పూన్ వరకు అర కప్పు పాలతో కలిపి సేవిస్తుంటే కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి కొత్త శక్తి వచ్చినట్లు ఫీలవుతారు. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. సోంపు గింజల చూర్ణానికి రెట్టింపు మోతాదులో అతి మధురం, పటిక బెల్లం కలిపి ఉంచుకుని ఉదయం, సాయంత్రం ఒక స్పూన్ వంతున అర కప్పు నీటిలో కలిపి సేవిస్తే కడుపు ఉబ్బరం తగ్గి జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. పుల్లటి త్రేన్పులు తగ్గిపోతాయి.

**వేడి తగ్గిపోతుంది..**

అతి మధురం చూర్ణాన్ని మూడు పూటలా ఒక స్పూన్ చొప్పున అర కప్పు నీటిలో కలిపి సేవిస్తుంటే అధిక దాహం తగ్గుతుంది. వెక్కిళ్ల నుంచి బయట పడవచ్చు. నోటిపూత నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట సైతం తగ్గిపోతుంది. శరీరంలోని వేడి తగ్గి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ వేడి కారణంగా ఈ డీహైడ్రేషన్ బారిన పడినవారు ఈ చిట్కాను పాటిస్తే మంచిది. దీంతో చర్మంపై వచ్చే దద్దుర్లను సైతం తగ్గించుకోవచ్చు. అర కప్పు పాలలో కాస్త అతి మధురం చూర్ణం కలిపి తీసుకుంటే బాలింతల్లో పాలు బాగా పడతాయి. బియ్యం కడిగిన నీటిలో కాస్త అతి మధురం పొడి వేసి కలిపి తీసుకుంటే నోరు, ముక్కు నుంచి అయ్యే రక్త స్రావం తగ్గిపోతుంది. స్త్రీలలో రుతు సమయంలో కలిగే అధిక రక్త స్రావం తగ్గుతుంది. అతి మధురం పొడిలో కాస్త గోరు వెచ్చని నీటిని కలిపి పేస్ట్లా చేసి దాంతో దంతాలను తోముకుంటే దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇలా అతి మధురంతో అనేక లాభాలను పొందవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకోవాలి.

నినాదం మార్కెట్ NINADAM MARKET

## పీపీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త చెప్పిన నిర్మలమ్మ





భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య కూడా అధికంగా ఉంటుంది. ముఖ్యంగా దేశంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉంటుంది. అలాగే సాధారణ పౌరులకు పొదుపుపై ఆసక్తి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని అమలు చేస్తుంది. అయితే తాజాగా పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్న్యూస్ చెప్పారు. పీపీఎఫ్ ఖాతాదారులకు పెద్ద ఉపశమనం కలిగించే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పీఎఫ్ ఖాతాలో నామినీ వివరాలను జోడించడానికి లేదా అప్డేట్ చేయడానికి ఎలాంటి రుసుము వసూలు చేయమని మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ మేరకు ఆమె అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ ఖాతాలకు నామినీల అప్డేట్పై ఏవైనా ఛార్జీలను తొలగించడానికి 02/4/25 గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్ 2018 లో అవసరమైన మార్పులు చేశామని స్పష్టం చేశారు. పీపీఎఫ్ ఖాతాల్లో నామినీ వివరాలను సవరించినందుకు ఆర్థిక సంస్థలు కస్టమర్ల నుండి వసూలు చేస్తున్నట్లు ఇటీవల తనకు సమాచారం అందిందని సీతారామన్ పేర్కొన్నారు. అందువల్ల దీనిని పరిష్కరించడానికి, నామినీ వివరాలను నవీకరించడానికి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. పీపీఎఫ్ ఖాతాదారుడు మరణించిన సందర్భంలో డబ్బు సజావుగా బదిలీ చేయడానికి పీపీఎఫ్ ఖాతాకు నామినీని జోడించడం ముఖ్యం. దీనివల్ల సరైన వ్యక్తికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొదుపు డబ్బు అందుతుంది. గతంలో నామినీని నవీకరించడానికి లేదా తొలగించడానికి కస్టమర్లు రూ. 50 చెల్లించాల్సి ఉండేది. అలాగే ఇటీవల ఆమోదించిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 ఇప్పుడు వ్యక్తులు తమ డిపాజిట్లు, సేఫ్ కస్టడీ ఆర్టికల్స్, సేఫ్టీ లాకర్ల కోసం నలుగురి వరకు నామినేట్ చేయడానికి అనుమతిస్తుంది.

పీపీఎఫ్ ఖాతా అంటే ఏమిటి?

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వం మద్దతు ఇచ్చే దీర్ఘకాలిక పొదుపు పథకం.

## రైలులో మీకు లోయర్ బెర్త్ కావాలా
# ఇలా చేస్తే సీటు కన్ఫర్మ్!



మీరు రైలు ప్రయాణం చేయాలంటే ముందుగానే ఐఆర్సీటీలో గానీ, టికెట్ కౌంటర్లలో గానీ, ఇతర మార్గాల ద్వారా బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే రైలు ప్రయాణంలో ఎక్కువగా లోయర్ బోర్త్ కోసం ప్రయత్నిస్తుంటారు. కానీ ఈ సీటు కన్ఫర్మ్ కావచ్చు.. కాకపోవచ్చు. అందుంటే ఈ సీట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. మరి లోయర్ బెర్త్ కన్ఫర్మ్ కావాలంటే ఇలా చేస్తే బుక్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. భారతీయ రైల్వే ప్రయాణికుల కోసం రకరకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. జనరల్ టికెట్స్ కాకుండా సీటు కన్ఫర్మ్ కోసం ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి సమయంలో ప్రయాణికులు తనకు నచ్చిన సీటును బుక్ చేసుకుంటారు. అయితే అది కన్ఫర్మ్ అవుతుందా? లేదా? అనేది తర్వాత విషయం. సీటు లభ్యత, రైల్వే నిబంధనలను బట్టి సీట్లను కేటాయిస్తారు రైల్వే అధికారులు. చాలా మంది లోయర్ బెర్త్ కోసం ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, మహిళలు, ఇతర సమస్యలలో బాధపడుతున్న వాళ్లకు లోయర్ బెర్త్ కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. టికెట్ బుక్ చేసుకునేటప్పుడు లోయర్ బెర్త్ పొందే అవకాశాలు ఎలా పెంచుకోవాలో తెలుసుకుందాం.

**సీట్ల లభ్యత ఆదారంగా..**

అయితే ప్రయాణికులు టికెట్స్ బుకింగ్ సమయంలో తమకు నచ్చిన బెర్త్ను ఎంచుకునే ఆప్షన్ను రైల్వే ఇస్తుంది. అయితే టికెట్ బుకింగ్ సమయంలో బెర్త్ ప్రిఫరెన్స్ విభాగంలో లోయర్ బెర్త్ అని సెలెక్ట్ చేసుకోవాలి. ఈ లోయర్ బెర్త్ను బుక్ చేసుకున్నంత తప్పకుండా కన్ఫర్మ్ అవుతుందని ఉండదు. సీట్ల లభ్యత ఆధారంగా ఉంటుందని గుర్తించుకోవాలి.

**సీనియర్ సిటిజన్ కోటాలో లోయర్ బెర్త్:**

ఇక సీనియర్ సిటిజన్ కోటా కింద లోయర్బెర్త్ లభించే అవకాశాలు ఉంటాయి. 60 ఏళ్లు పైబడిన పురుషులు, 58 ఏళ్లు పైబడిన మహిళలు సీనియర్ సిటిజన్ కోటాలో లోయర్ బెర్త్ ను పొందే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని లోయర్ బెర్త్లు మాత్రం ఒంటరిగా ప్రయాణించే మహిళలకు లేదంటే 3 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలతో ప్రయాణించే మహిళలకు రిజర్వ్ చేసి ఉంటాయి. ఈ కోటా ఎక్కువగా స్లీపర్ క్లాస్, థర్డ్ కి వర్తిస్తుంది. రైల్వే రిజర్వేషన్ టికెట్స్ 60 రోజుల ముందుగానే మొదలవుతుంది. మీరు వీలైనంత ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటే లోయన్ బెర్త్ అందే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా, స్లీపర్ క్లాస్ థర్డ్తో పోలిస్తే సెకండ్ ఫస్టలలో బుక్ చేసుకునే ప్రయాణికులకు లోయర్ బెర్త్ లభించే అవకాశం ఎక్కువగా ఉంటుందని గుర్తించుకోండి.

**మాట్లాడి బెర్త్ మార్చుకోండి**

ఇక్కడ ఇంకో విషయం ఏంటంటే.. మీరు బుకింగ్ సమయంలో లోయర్ బెర్త్ పొందలేకపోతే మీరు బోర్డింగ్ తర్వాత రైలు టికెట్ ఎగ్జామినర్ను అడిగి పొందే అవకాశం కూడా ఉంటుంది. ఎందుకంటే కొంతమంది చివరి ప్రయాణం నిమిషంలో టికెట్ క్యాన్సిల్ చేసుకునే అవకాశాలు కూడా ఉంటాయి. అలాంటి వారి లోయర్ బెర్త్ అందుబాటులోకి వస్తే అప్పుడు మీరు టీటీఈని కలిసి ఆ సీట్లను

# హైడ్రోజన్ రైలు పరుగులు షురూ..

**- ఆ రూట్లోనే మొదటి ట్రయల్ రన్..!**

భారతదేశంలో చౌకైన ప్రజా రవాణా సాధనంగా రైల్వే ప్రయాణం అందుబాటులో ఉంది. అయితే రైలు ప్రయాణానికి పెద్ద ఎత్తున కరెంట్ అవసరం అవుతుంది. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు భారత ప్రభుత్వం హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేస్తుంది. ఇటీవల ఈ రైలు ట్రయల్ రన్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో హైడ్రోజన్ రైలు గురించి పూర్తి వివరాలను తెలుసుకుందాం. రైలు రవాణాలో భారతదేశంలో ప్రభుత్వం ఇటీవల కీలక అడుగు వేసింది. భారత రైల్వేల ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న మొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే రైలు హర్యానాలోని 89 కిలోమీటర్ల జింద్-సోనిపట్ లైన్లో ట్రయల్ కార్యకలాపాలను ప్రారంభించింది. అయితే ఈ ట్రయల్ రన్లో సానుకూల ఫలితాలు వచ్చినప్పటికీ కొన్ని సాంకేతిక లోపాల వల్ల ఈ రైలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి చాలా నెలలో పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కల్కా-సిమ్లా వంటి హై-ప్రొఫైల్ మార్గాల్లో ఈ రైలు పరుగులు పెట్టడానికి చాలా సమయం ఉందని పేర్కొంటున్నారు. అయితే ప్రారంభ ట్రయల్ రన్లు "చాలావరకు విజయవంతమయ్యాయి" అని భారత రైల్వేలోని ఒక సీనియర్ అధికారి ధ్రువీకరించారు. ముఖ్యంగా హైడ్రోజన్ ఇంధన సెల్ సామర్థ్యాన్ని పెంచడంలో సరైన లోడ్-బేరింగ్ను నిర్ధారించడంలో ఫైన్-ట్యూనింగ్ అవసరమని. అదనంగా 2-3 నెలల సాంకేతిక పని, పరీక్ష అవసరమని భావిస్తున్నారు. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) తయారు చేసిన ఈ హైడ్రోజన్-శక్తితో నడిచే రైలు కొత్త ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పింది. దాదాపు 500%-%600 హార్స్పవర్తో నిండిన యూరోపియన్ హైడ్రోజన్ రైళ్ల మాదిరిగా కాకుండా భారతదేశ వెర్షన్ రికార్డు స్థాయిలో 1,200 హార్స్పవర్ను సాధించి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలుగా నిలిచింది. ఈ రైలులో ఒక ప్యాసింజర్ కోచ్, హైడ్రోజన్ నిల్వ కోసం రెండు కోచ్లు ఉన్నాయి. ఈ రైళ్లు గంటకు 110 కి.మీ వేగంతో నడుస్తాయి. అలాగే 2,638 మంది ప్రయాణించేందుకు అనువుగా ఉంటాయి. ఇంజిన్ శక్తి, సామర్థ్యంలో ఈ అప్డేట్ భారతదేశానికి విస్తృత "హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్" కార్యక్రమంలో భాగంగా ఉంది.



రైల్వే మంత్రిత్వ శాఖ హైడ్రోజన్ ఇంధన సెల్ ఆధారిత రైలు అభివృద్ధికి రూ. 2,800 కోట్లు కేటాయించింది. ముందుగా 35 రైళ్లను లాంచ్ చేయాలని నిర్ణయించింది. పర్యావరణపరంగా ఎకో సెన్సిటివ్ మార్గాల్లో హైడ్రోజన్ మౌలిక సదుపాయాల కోసం అదనంగా రూ. 600 కోట్లు కేటాయించింది. కొండ ప్రాంతాలు, హెరిటేజ్ కారిడార్లలో ఈ రైళ్ల ద్వారా ప్రయాణికులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా కర్బన ఉద్గారాలను తగ్గించడమే కాకుండా కష్టతరమైన భూభాగాల్లో డీజిల్ ఆధారపడటాన్ని కూడా తగ్గిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అతి పొడవైన హైడ్రోజన్-శక్తితో నడిచే ప్యాసింజర్ యూనిట్గా భావిస్తున్న మొదటి 8 కోచ్ హైడ్రోజన్ రైలు అభివృద్ధిలో ఉంది.

### కలెక్టర్‌తో కలిసి సన్నబియ్యం

## పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



**ధర్మారం మార్చి 4 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ. ఈ కార్యక్రమాన్ని ఈరోజు నంది మేడారం, కటీ కెన పల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రభుత్వ విప్పు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజలకు సన్న బియ్యం కార్యక్రమాన్నిలాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలకులు అరాచకంగా పరిపాలించాలని ఈ పరిపాలనకు చరమగీతం పాడాలనే ఉద్దేశంతో ప్రజలు మాకు అధికారాన్ని అప్పగించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన వాగ్దానాలన్నిటిని ఒకదాని వెంట ఒకటి అమలు చేస్తున్నారు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపంలో నాయక్ పార్టీ మండల అధ్యక్షుడు కాగిరెడ్డి తిరుపతిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వివిధ కుల సంఘాల నాయకులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్04 (నినాదం న్యూస్):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను తరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)భవన నిర్మాణం,పరికరాల అమరిక పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఐటీఐ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఐటిఐ వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ దర్గా

- నిర్మాణం తొలగించాలని కలెక్టరేట్‌లో ఫిర్యాదు
- రాష్ట్రీయ హిందూ పరిషత్ అధ్యక్షుడు రాజేష్ పటేల్



**పెద్దపల్లి, ఏప్రిల్ 04(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని విష్ణుపురి కాలనీలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా దర్గా నిర్మాణం జరిగిందని, రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ ఆరోపించారు.ఈ నిర్మాణం చట్టవిరుద్ధమని,వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో జాపతి రాజేష్ పటేల్ మాట్లాడుతూ, పెద్దపల్లి రెవెన్యూ శివారులోని విష్ణుపురి కాలనీలో సర్వే నంబర్ 891లో ఎకరం 21 గుంటల ప్రభుత్వ భూమి ఉందని,దాని విలువ సుమారు రూ.15 కోట్ల విలువ వరకు ఉంటుందని తెలిపారు.అయితే,ఈ భూమిలో రాత్రికి రాత్రే ఒక దర్గా నిర్మించారని, ఇది చట్ట విరుద్ధమని ఆ వినతి లో పేర్కొన్నారు. విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి దర్గా నిర్మించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే ఈ నిర్మాణాన్ని తొలగించి,ప్రభుత్వ భూమిని రక్షించాలని జిల్లా కలెక్టరేట్ లో అందజేసిన వినతిలో పేర్కొన్నట్లు అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ తెలిపారు.

### ప్రజా ప్రతినిధులు మా సింగరేణి


## కార్మికుల సమస్యలు పట్టించుకోరా?

- సీఐటీయు తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు

**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 04,నినాదం.న్యూస్:** గురువారం అనగా 03-04-2025 రోజున సాయంత్రం గోదావరిఖని సిఐటియు ఆఫీ సులో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ ల రాజారెడ్డి కార్మిక కుటుం బాలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై మాట్లాడుతూ, గోదావరి నది నుండి కార్మిక కుటుంబాల కాలనీలకు కలుషితమైన మంచినీరు సప్లై చేస్తున్నారని హెల్త్ డిపార్ట్మెంట్ అధికారుల పర్యవేక్షణ లేదని గత మూడు సంవత్సరాల నుండి సిఐటియు పోరాటం చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తుందని యజమాన్యంపై మండిపడ్డారు, అటు పొల్యూషన్ బోర్డు అధికారులు గోదావరి నది కలుషితమైన వాటర్ తో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి కార్మికులు గోదావరి వాటర్ కనీసం బట్టలు పిండుకోవడానికి కూడా పనికిరాని స్టేట్మెంట్లపై స్టేట్మెంట్లు ఇచ్చినప్పటికీ సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు అర్జీవన్ మేనేజ్మెంట్ ఇప్పటికీ తగు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, మార్చి 28న సింగరేణి ఏరియా హాస్పిటల్ ఏ సి ఎం ఓ గోదావరి నీటి వల్ల హెపటైటిస్ అనే వ్యాధి ఆరుగురికి సోకిందని దీని నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని మన ఆర్జీవన్ అధికారులకు తెలియజేసిన విషయంపై ఇప్పటికీ స్పందించకపోవడం దున్నపోతుపై వర్షం పడినట్టు పట్టించుకోని పరిస్థితి అధికారుల పనితీరులో కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, సిఐటియు పోరాటంతో అటు శ్రీరాంపూర్ ఇటు రామగుండం ఏరియాలో ఆరో ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని యజమాన్యం నిర్ణయించినప్పటికీ ఇప్పటికీ కొన్ని నిర్మించి అవి కూడా మెయింటెనెన్స్ లేక పనిచేయని పరిస్థితులలో ఉన్నాయని ఇంతకంటే యజమాన్యం నిర్లక్ష్యం వేరే చెప్పనవసరం లేదని తెలియజేశారు, కార్మికుల పోరాట ఫలితంగా నిర్మాణంలో ఉన్న గ్రావిటీ ఫిల్టర్ బెడ్డు ఎస్టిపిపి పనులను పూర్తిచేసి కార్మిక కుటుంబాల కాలనీయులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు ఆ పనులు పూర్తయినంతవరకు ప్రజా ప్రతినిధులు స్పందించి మిషన్ భగీరథ వాటర్ సప్లై చేసి కార్మికులు, కార్మిక కుటుంబసభ్యుల ఆరోగ్యాలు కాపాడే బాధ్యత యజమాన్యం ప్రజా ప్రతినిధులపై ఉందని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ జి 1,2,3, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్

- ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్య త్తు ఉంటుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని స్వప్న కాలనీ పాఠశాలలో తేజస్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ముందుగా జ్యోతి ప్ర జ్వలన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు మాటేంటి గట్టయ్య చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వల చేసిన అ నంతరం..మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు క్రీడాల రంగాలలో రాణిస్తున్నారని జాతీ యస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా క్రీడా కారులను తీర్చిదిద్దుతున్నామని అంతేకాకుండా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధం గా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు చిన్నతనం నుండే పండుగల పై అవగాహన కల్పి స్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది తున్నామ న్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకు నే విధంగా తమ పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుం దని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారని సెల్ ఫోన్ ను ఎంత దూరం ఉంచితే అంత మంచి భవి ష్యత్తు లభిస్తుందని అన్నారు. అనంతరం తమ విద్యార్థులు సాధించిన విజయాలను చదివి విని పించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందించారు.

# 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడగింపు

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**.పెద్దపల్లి, ఏప్రిల్ 04(నినాదం):** రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆఫ్ లైన్ లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని,ఈ కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ నందు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈబీసీ, మైనా రిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.చిన్న నీటిపారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 చదువు సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకానికి అభ్యర్థుల వయసు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు దారి చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణిత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు


## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టంతో కష్టపడాలి

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**.సుల్తానాబాద్, ఎప్రిల్ 04 (నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టంతో కష్ట ప డితేనే అనుకున్న లక్ష్యాన్ని సునయాసంగా సాధి స్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జోష్ పేరిట పదవ తరగతి విద్యా ర్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశం అధ్యం తం ఉల్లాసభరితంగా సాగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరేందర్ రెడ్డిమాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగంలో నిత్య శిక్షణతో అనుకున్నది సాధించవచ్చున్నారు,మారుతున్న కాలానికి అను గుణంగా వస్తున్న మార్పులను గమనించాలన్నా రు. ప్రతినిత్యం విద్యార్థులు మంచి వాతావరణాని కి అలవాటు పడాలి అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంటుందని దాన్ని మం చి మార్గంలో ప్రయాణించే విధంగా మీరే చూసుకో వాలన్నారు. ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు గాగానే ఉంటారని,ఆచరించేది మాత్రం మీరేనని అన్నారు.అనంతరం విద్యార్థులుప్రదర్శించిన సాం స్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా పలువురు ప్రసంగాలు ఆలోచింపజేశాయి. అనం తరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు జ్ఞానికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పా టు విద్యార్థినీ విద్యార్థులు,అధ్యా పక బృందం పా ల్గొన్నారు.

## 6న షరీఫ్ ఖాన్ బాబా జయంతి వేడుకలు



**.సుల్తానాబాద్, ఏప్రిల్ 04(నినాదం న్యూస్):** ఈ నెల 6న,గత రెండు వందల సంవత్సరాల చరి త్ర గల హజరత్ సయ్యద్ మౌలాలి బిస్మిల్లా మౌ లాలి షరీఫ్ ఖాన్ బాబా జన్మదిన వేడుకలతో పా టు గంధం ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజ రై విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆషా డం విక్రమ్ కోరారు. దర్గాను సుందరంగా తీర్చిది ద్దారు. ఈ సందర్భంగా ఆషాడం విక్రమ్, ఆషాడం ముఖేష్, తదితరులు మాట్లాడుతూ గత 200 సం వత్సరాల చరిత్ర జరిగినఈ దర్గాకు ప్రతి సంవత్స రం బాబా సాబ్ పుట్టిన రోజును పురస్కరించుకొ ని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల ఆధ్వర్యం లో తన నివాసం నుండి గంధం ఉత్సవం నిర్వహి స్తూ దర్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తా మని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది భక్తులు తమ యొక్క కోరుకున్న కోరికలు నెరవేరడంతో బాబాను భక్తిశ్రద్ధలతో కొలుస్తారని, అనారోగ్యం వారినపడ్డఎంతోమంది సంపూర్ణ ఆరో గ్య వంతుల వుతారన్న అభిప్రాయం ఉందన్నారు. బాబాకు పలువురు తమ యొక్క మొక్కలు కూ డా చెల్లించుకుంటారని వారు స్పష్టం చేశారు. బా బా సాహెబ్ పుట్టినరోజు వేడుకలు, గంధం ఉత్స వాలలో పెద్ద ఎత్తున భక్తులు అభిమానులు పాల్గొ ని విజయవంతం చేయాలని ఆషాడం విక్రమ్ ము ఖేష్ తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం రాత్రి భోజనకార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలి పారు.

## రాబోయే లోకల్ బాడి ఎన్నికల్లో యువతకు అవకాశాలు



**.8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 04, నినాదం న్యూస్.:** పెద్దపలి జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జీలు మేకల సాయి కుమార్ రెడ్డి, తాటిపత్రి వినూత్న రెడ్డి రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే శాసనసభ్యుడు కార్యలయంలో ఒక ప్రకటనలో జిల్లాలోని పాత జిల్లా, మండల, పట్టణ, గ్రామం,కమిటీలను రద్దు చేస్తూ తీర్మానం జారిచేయడం జరిగింది. త్వరలో కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని జిల్లా అధ్యక్షుడు బోకురి అవినాష్, ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్, పెద్దపలి అసెంబ్లీ అధ్యక్షుడు నరేష్, రామగుండం అసెంబ్లీ అధ్యక్షుడు నజీమోదిన్, మండల,గ్రామం శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం



**.పెద్దపల్లి, ఏప్రిల్ 04(నినాదం న్యూస్):** ట్విన్స్ డెలివరి ఆపరేషన్ వంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అభినందిస్తూ,శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎం సి హెచ్) లో వరుసగా అరుదైన శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయని, రెండు రోజుల క్రితం క్రిటికల్ కేర్ ఆపరేషన్ చేయగా, తాజాగా గురువారం రాత్రి మరో ట్విన్స్ డెలివరీ ఆపరేషన్ ను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిళ్ల మేఘన గర్భిణిగా ఎం.సి.హెచ్ లో ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసుకుని మొదటి కాన్పు కోసం బుధవారం పెద్దపల్లి ఎం.సి.హెచ్ లో చేరిందని, గర్భంలో ట్విన్స్ ఉండటంతో వైద్యులు పాపల ఊపిరితిత్తుల పరిణతి కోసం చికిత్సను అందించారు. గురువారం సాయంత్రం నుంచి మేఘనకు పెయిన్స్ రావడంతో అప్రమత్తమైన వైద్య బృందం ఆమె డెలివరీ కోసం ఏర్పాట్లు చేశారు. గర్భంలో ట్విన్స్ ఉండటంతో రక్తస్రావం ఎక్కువ జరిగే అవకాశం ఉండటంతో ప్రత్యేక జాగ్రత్తలతో ఆమెకు ప్రసవం చేశారు.దీంతో మేఘనకు సుఖ ప్రసవం జరిగి ఒక మగ పాప,ఆడ పాప కు జన్మనిచ్చింది.చిన్నారులకు పిల్లల డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి ఒడిలోకి చేర్చారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించిన వైద్యులు డా. ప్రియాంక, డా. కృష్ణవేణి, డా.సంధ్య లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష,డి.సి.హెచ్.ఎస్ కొండ శ్రీధర్ లు ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ప్రజలు హై రిస్క్ క్రిటికల్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ శ్రీధర్ కోరారు.జిల్లా ఆసుపత్రిలో,ఎం.సి.హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని,అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఘోర రోడ్డు ప్రమాదం... అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం

- ఆగి ఉన్న లారీని ఢీ కొన్న కారు







**.సుల్తానాబాద్,ఏప్రిల్ 04(నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన పెద్దపల్లి జిల్లాలో శు క్రవారం తెల్లవారుజామున చోటు చే సుకుంది. గోదావరిఖని ప్రాంతానికి చెందిన నిషార్ అహ్మద్, ఎం.డి గౌస్ లు టీఎస్ 15 ఈఆర్ 8444 గల షిఫ్ట్ కారులో హైదరా బాద్ కు వెళ్లి తిరుగు ప్రయాణంలో గోదావరిఖనికి వస్తుండగా, సుల్తా నాబాద్ శివారులోని శాస్త్రి నగర్ పెట్రోల్ బంక్ స మీపంలో గల లారీ అసోసియేషన్ వద్దకు రాగానే, ఈ క్రమంలో అతివేగంతో అదుపుతప్పి రోడ్డు ప్ర క్కకే ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టారు. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఎం.డి గౌస్ తో పాటు అహ్మద్ అక్కడికక్కడే ప్రా ణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేర కు ఘటన స్థలానికి సుల్తానాబాద్ పోలీ సులు చే రుకొని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించా రు. అనంత రం మృతదేహాలను పోస్టుమార్టంని మిత్తం సుల్తానా బాద్ ప్రభుత్వ ఆసు పత్రికి తర లించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చే స్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## అకాల వర్షం.. అపార నష్టం



**చెన్నూర్ ఏప్రిల్ 3 (నినాదం న్యూస్):** చెన్నూరు మండలంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వరుణుడు బీభత్సం సృష్టించాడు. ఈదురుగాలులుతో కూడిన వర్షంతో మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు.. చెన్నూర్ మండలంలోని పలు ప్రాంతాల్లోని కల్లాలలో ఆరబెట్టిన మిర్చి తడిసి ముద్దయింది.చేతికొచ్చిన పంట తడవడంతో రైతులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరయ్యారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం తీవ్ర నిరాశలో ఉన్న తమకు అకాల వర్షానికి మరింత నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.. వర్షానికి తడిసి మిరప నాణ్యత కోల్పోతుందని రైతులు వాపోతున్నారు..అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు..

## కేంద్ర మంత్రులను కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** పార్లమెంట్ హౌస్ లో శుక్రవారం సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పలువురు కేంద్ర మంత్రులను కలిసి సిర్పూర్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, పీఎంఓ శాఖ మంత్రి డా.జితేందర్ సింగ్ ని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి పలు వినతి పత్రాలు ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రులు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఎక్కుడు ..దిగుడు రోడ్డు పైనే

### -బస్ షెల్టర్ లేక ఇబ్బందులు




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** నస్పూర్ పట్టణంలోని సిసిసి కార్నర్ వద్ద నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు బస్సులు ఎక్కడానికి రోడ్డుపైకి వస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రవేశపెట్టింది. దీంతో ఆర్టీసీ బస్సులు మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. ఈ పథకం ద్వారా రద్దీ పెరిగిపోయింది. కానీ అధికారులు మాత్రం ప్రయాణికుల కోసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిసిసి కార్నర్ వద్ద బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం నిరీక్షించడానికి నిలువ నీడ లేక అక్కడున్న దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రహదారులపై బస్సుల కోసం పడికాపులు కాయాల్సి వస్తుంది. బస్సులు ఏక్కుడు దిగుడు రహదారి పైన జరుగుతుండడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నస్పూర్ మున్సిపాలిటీ మంచిర్యాల కార్పొరేషన్ గా మారడంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

**చెన్నూరు ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనాల దొంగను చెన్నూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముస్కే జగదీష్ అన్నారం గ్రామం కోటపల్లి మండలానికి చెందిన వ్యక్తి జల్సాలకు అలవాటు పడి కూలి పని చేస్తూ వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ద్విచక్ర వాహనాలు దొంగలించేవాడు మార్చి 29న ఏప్రిల్ 1న ఇద్దరూ తమ మోటార్ సైకిల్ లను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినారని ఫిర్యాదు మేరకు ఎస్సై సుబ్బారావు రెండు కేసులు నమోదు చేసి చెన్నూర్ బస్ స్టాండ్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనికి చేస్తుండగా నేరస్థుడు మోటార్ సైకిల్ తో అనుమానాస్పదంగా కనపడగా వెంటనే అతడిని పట్టుకొని విచారించగా అట్టి మోటార్ సైకిల్ ను మార్చి 27 న చెన్నూర్‌లోని ఎస్‌జివి స్కూల్ ముందర నిలిపి ఉంచిగా దొంగిలించినట్లు తెలిపినాడు. అనంతరం నేరస్థుడి వద్ద 3 బైక్‌లను స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

# రోగులకు వైద్య సేవలపై నమ్మకం కల్పించాలి

- వైద్యులు దేవుళ్లతో సమానమనే నిరూపించుకోవాలి
- నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వివిధ వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందించే డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో ఆమె అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యంపై, పిహెచ్‌సీల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాధారణ ప్రజలే దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలు ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని , ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రేమ్ సింగ్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎంపీడీవో ఆఫీసులలో రాజీవ్ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని ఆయన తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదేని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియ చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పథక సమాచారం ఇవ్వాలని, అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల, మున్సిపల్ స్థాయిలో విచారణ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- 6 యేండ్ల లోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి
- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్) :** ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేసే ఈ క్యాంపును నూరు శాతం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

NINADAM CINEMA





## ఎంపురాన్ మూడో పార్ట్‌కు సిద్ధం

మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఎంపూరన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు బద్దలు కొడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఓ వైపు ఈ సినిమాను పలు వివాదాలు చుట్టు-ముడుతుండగా.. మరోవైపు మూడో పార్టుకు సంబంధించిన ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్ లాల్ లీడ్ రోల్‌లో నటించగా.. పృథ్వీరాజ్ సుకుమారన్, మంజు వారియర్ కీలక పాత్రలు పోషించారు. అతి త్వరలోనే పృథ్వీరాజ్ సుకుమారన్ థర్డ్ పార్ట్‌ను మొదలుపెట్టేందుకు రెడీ అవుతున్నాడని..ఓ వార్త రౌండప్ చేస్తోంది. కాగా ఈ సారి థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లో మరో క్రేజీ యాక్టర్ ఉండబోతున్నాడట. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరో కాదు మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్. ఈ కథాంశం తీవ్రంగా ఉంటుందని, అబ్రహం ఖురేషి అలియాస్ స్టీఫెన్ నేడుంపల్లి అలియాస్ లూసిఫర్ 1982 లో ముంబైకి వచ్చి తన మాఫియా సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రయాణాన్ని ట్రాక్ చేసే నేపథ్యంలో థర్డ్ పార్టు ఉండబోతుందంటూ కథనాలు తెరపైకి వస్తున్నాయి. సంబంధించి రెండో పార్టు చివరలో లీడ్‌పై హింట్ కూడా ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సారి ర3లో వివాదాలను నివారించడానికి మేకర్స్ స్క్రిప్ట్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- సమాచారం

## మాలీవుడ్‌లో పోటాపోటీ




10 మమ్మట్టి మూవీకి పోటీగా బాసిల్ మూవీ ఏప్రిల్ 10న తెలుగులోనే కాదు మాలీవుడ్‌లో కూడా భారీ పోటీ నెలకొబోతుంది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో తలపడబోతున్నాడు వర్సటైల్ యాక్టర్ బాసిల్ జోసెఫ్. డొమినిక్ ది లేడీ పర్స్ ఫ్లాప్ తర్వాత ఈ మలయాళ మెగాస్టార్ నుండి వస్తోన్న మూవీ 'భజూక. ఇటీవల విడుదల ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. గేమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న భజూక ఇప్పటికే పలుమార్లు వాయిదా పడింది. చివరకు ఏప్రిల్ 10న థియేటర్లలోకి తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో ఢీ అంటే ఢీ అంటున్నాడు ఈ యంగ్ హీరో కమ్ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్. సూక్ష్మదర్శినీ, పొన్మన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామన్స్ చూపించిన బాసిల్ ఈసారి వెరైటీ- గెటప్‌లో కనిపించబోతున్న మూవీ మరణమాస్. రీసెంట్లీ- సినిమా -ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. కామెడీ కమ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతుంది మరణమాస్. ఈ సినిమాకు ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు మరో మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ బ్రదర్స్. ఇప్పుడు ఈ సినిమాను కూడా ఏప్రిల్ 10నే థియేటర్లలోకి తీసుకువస్తున్నారు. ఏప్రిల్ 14న కేరళ విషు ఫెస్టివల్‌ను టార్గెట్ చేస్తూ ఈ రెండు బొమ్మలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఈ ఇద్దరికీ సినిమా హిట్టు కొట్టడం కీలకం కూడా. తొలుత.. మరణమాస్‌ను కేరళ కొత్త ఏడాదినే తీసుకురావాలని ఫస్ట్ అనుకున్నారు. కానీ లాంగ్ వీకెండ్ కూడా కలిసొచ్చే అంశం కావడంతో ఏప్రిల్ 10న రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు.




## పెద్ది మూవీ నుంచి ఫస్ట్ లుక్

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టర్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెద్ది. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం శ్రీరామినవమి కానుకగా స్పెషల్ అప్‌డేట్‌ను ఇవ్వబోతున్నట్లు-ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ షాట్‌ను శ్రీరామి నవమి కానుకగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించింది. ఈ విషయం తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటు-డు 'మిర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నాడు.

## అజయ్ దేవగన్ మూవీలో ఐటమ్ సాంగ్



ఐటమ్ సాంగ్ చేస్తే ఆ సినిమా సూపర్ హిట్ కావడం ఖాయం అనే సెంటిమెంట్ దేశ వ్యాప్తంగా నెలకొంది. తమన్నా ఏ భాషా చిత్రంలో ఐటమ్ సాంగ్ చేసినా... అది హిట్ కావడం గ్యారంటీ. రజనీకాంత్ 'జైలర్'లోనూ, 'స్త్రీ -2' సినిమాల్లోనూ తమన్నా చేసిన ఐటమ్ సాంగ్స్ ఆ మూవీ సక్సెస్ రేంజ్ ను పెంచేశాయి. దాంతో ఆమెతో ఒక్క సాంగ్ అయినా చేయించాలనే తాపత్రయం నిర్మాతలలో పెరిగిపోయింది. తాజాగా తమన్నా భాటియా ఓ హిందీ సినిమాలో ఐటమ్ సాంగ్ కు రెడీ అయిపోయింది. అయితే... దీనిని ప్రమోషనల్ సాంగ్ గా మేకర్స్ ఉపయోగించుకో బోతున్నారు. అజయ్ దేవగన్ సరసన గతంలో 'హిమ్మత్ వాలా' హిందీ రీమేక్ లో నటించింది తమన్నా. మళ్ళీ ఇప్పుడు అజయ్ దేవ్ గన్ తాజా చిత్రం 'రైడ్ -2'లో ఆమె ఐటమ్ సాంగ్ చేయబోతోంది. ఈ పాటలో తమన్నాతో పాటు యో యో హనీసింగ్ కూడా నర్తించబోతున్నాడు. అలానే 'స్త్రీ -2' మూవీలోని తమన్నా ఐటమ్ సాంగ్ 'ఆజ్ కీ రాత్' కు కొరియోగ్రాఫర్ గా వ్యవహరించిన విజయ్ గంగూలీ దీనికి డాన్స్ మూమెంట్స్ కంపోజ్ చేస్తున్నాడు. ఇదే వారంలో రెండు రోజుల పాటు ముంబై స్టూడియో దీని చిత్రీకరణ జరుగబోతోంది. 'రైడ్ -2' మూవీలో అజయ్ దేవ్ గన్ ఐ.ఆర్.ఎస్. అధికారి అమయ్ పట్నాయక్ గా నటించాడు. 2018లో వచ్చిన 'రైడ్' సినిమానే ఆ మధ్య రవితేజ 'మిస్టర్ బచ్చన్' పేరుతో రీమేక్ చేశాడు. ఇప్పుడీ 'రైడ్ -2' మే 1న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రితేశ్ దేశ్ ముఖ్ పొలిటీషియన్ గా ప్రతినాయకుడి పాత్రను పోషించాడు. వాణీ కపూర్, సౌరబ్ శుక్లా, యశ్ పాల్ శర్మ, సుప్రియా పాఠక్, రజత్ కపూర్ ఇతర కీలక పాత్రలను చేశారు. రాజ్ కుమార్ గుప్తా ఈ మూవీకి డైరెక్టర్.

## మ్యాడ్ స్క్వేర్.. లడ్డూపాత్రలో విష్ణు



గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి వినోదం పంచిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం కూడా ఘన విజయం సాధించింది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో నాగవంశీ నిర్మాతగా చేసిన మ్యాడ్ 2 మూవీ మార్చి 28న విడుదల చేశారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కించిన 75 కోట్లకు పైగా వసూళ్లు కలెక్ట్ చేసి 100 కోట్ల క్లబ్లో చేరే దిశగా అడుగులు వేస్తోంది.నార్నె నితిన్, సంతోష్ శోభన్, రామ్ నితిన్,విష్ణు లు కీలక పాత్రల్లో నటించిన మ్యాడ్ స్క్వేర్‌కి మంచి ఆదరణ లభిస్తుంది. అయితే మ్యాడ్ స్క్వేర్ చిత్రం లడ్డు గాడి పాత్ర చుట్టే తిరుగుతుంది. లడ్డు గాడి పాత్రలో విష్ణు అనే నటుడు నటించారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాల్లో లడ్డు పాత్ర బాగుంటుంది. లడ్డు పాత్రలో నటించిన విష్ణు అందరిని పడి పడి నవ్వేలా చేశారు. రెండు సినిమాల్లోనూ ఇతని పాత్ర బాగా వర్కౌట్ అయింది. అయితే ఇతను ఎప్పటు నంచో సినిమాల్లో ఉండగా, మ్యాడ్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విష్ణు కూడా విజయ్ దేవరకొండ, తరుణ్ భాస్కర్, రాహుల్ రామకృష్ణ బ్యాచ్. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన సైన్మా షార్ట్ ఫిలిం లో నటించి మెప్పించాడు. అంతేకాదండోయ్ విజయ్ దేవరకొండ చదివిన డిగ్రీ కాలేజీలో విజయ్ కి సబ్ జూనియర్ లడ్డు పాత్ర పోషించిన విష్ణు. విజయ్ దేవరకొండ ఆయన చేసిన టాక్సీవాలా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఈ విషయాన్ని చెప్పాడు. ఇతని పేరు విష్ణు.నా కాలేజీలో సబ్ జూనియర్. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడు ఇతను డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అయితే మేం కాలేజీ రోజుల్లో ఉన్న సమయంలో విష్ణు ఏం చేయాలి ఎలా చేయాలి అని ఎక్కువగా ఆలోచిస్తూ ఉండేవాడు. అప్పటికే మంచి ఫోటోగ్రాఫర్ అయిన విష్ణు.. అందరిని బాగా నవ్విస్తూ ఉండేవాడు. అలా నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు. నేను నేను యాక్టర్ అయ్యాక విష్ణు టాక్సీవాలా సినిమాలో ఒక రోల్ కి పర్ఫెక్ట్ సెట్ అవుతాడు అనిపించి అవకాశం ఇచ్చాము.. లైఫ్ లో బాగా సెటిల్ అవుతాడు అని విజయ్ దేవరకొండ అప్పుడే చెప్పుకొచ్చాడు. విజయ్ చెప్పినట్టే విష్ణు ఇప్పుడు అప్రతిహతంగా సినిమాల్లో దూసుకుపోతున్నాడు. విష్ణు తొలుత షార్ట్ ఫిలిమ్స్‌లో నటించగా, ఆ తర్వాత ట్యాక్సీవాలా సినిమాతో నటుడిగా వెండితెరకి పరిచయం అయ్యాడు. అనంతరం రామన్న యూత్, మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్, కీడా కోలా, హ్యాపీ ఎండింగ్, సరిపోదా శనివారం, డార్లింగ్, మా నాన్న సూపర్ హీరో.. ఇలా అనేక సినిమాల్లో కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి ప్రేక్షకులని ఎంతగానో అలరించాడు. మ్యాడ్ సినిమాకి గాను లడ్డుకి ఫిలిం ఫేర్ అవార్డ్ కూడా దక్కింది. ఇతను నటు-డు మాత్రమే కాదు ఫొటోగ్రాఫర్ కూడా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే విష్ణు తను తీసిన ఫోటోలు అప్పుడప్పుడు పోస్ట్ చేస్తూ ఉంటాడు. డిగ్రీ చదువుతున్నప్పటి నంచి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ తో ప్రయాణం మొదలుపెట్టి ఇప్పుడు కమెడీయన్‌గా అదరగొడుతున్నాడు.

## దర్శకుడు బుచ్చిబాబుకు నటుడు చరణ్
## హనుమాన్ చాలీసా అందజేత



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. ఉప్పెన చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సన దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌లో జరుగుతోంది. రామ్ చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా వస్తోన్న ఈ సినిమాలు చరణ్ అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇటీవల చరణ్ బర్త్ డే నాడు రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. కాగా చరణ్ బర్త్ డే నాడు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ నటిస్తున్న పెద్ది చిత్ర దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు 'హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ప్రియమైన బుచ్చి బాబు 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను' అని రాసిన లెటర్ ను జత చేస్తూ, శ్రీరాముల వారి పాదుకలను దర్శకుడు బుచ్చిబాబుకు పంపారు చరణ్ దంపతులు. ఆ సంతోషకరమైన సందర్భాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ చరణ్ దంపతుల అద్భుతమైన బహుమతికి ధన్యవాదాలు. మీ ప్రేమ మరియు మద్దతుకు రుణపడి ఉన్నాను. హనుమంతుని ఆశీస్సులు మీతో ఉండాలని మరియు మీకు మరింత బలాన్ని మరియు శక్తిని ఇవ్వాలని కోరుకుంటు-న్నాను సార్. మీ విలువలు నిజంగా స్ఫూర్తిదాయకంగా ఉంటాయి మరియు ఎల్లప్పుడూ స్థిరంగా మరియు వినయంగా ఉండాలని మాకు గుర్తు చేస్తాయని ఎక్స్ వేదికగా ఫొటోలను షేర్ చేసాడు బుచ్చి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741